తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
9 సెప్టెంబర్ 2025


# చంద్రగ్రహణం కనువిందు





ఆదిలాబాద్ ప్రతినిధి/ చెన్నూరావుపేట (జనంసాక్షి): ఆదివారం అర్ధరాత్రి జిల్లా కేంద్రం ఆకాశంలో కొన్ని సెకండ్ల పాటు అద్భుతం చోటు చేసుకుంది. చంద్రగ్రహణం కావడంతో చిమ్మచీకట్లు కమ్ముకుని ఎరుపు రంగులో చంద్రుడు తల తల మెరుస్తూ కనువిందు చేశాడు. ఈ ప్రక్రియ కొద్దిసేపు మాత్రమే కనిపించడం విశేషం. గ్రహణం సమయంలో ఆకాశంలో పూర్తిగా మబ్బులు కమ్ముకుని దోబూచులాడాయి. దీంతో చంద్రుడు కొద్దిసేపు మబ్బుల మాటునే ఉండిపోయాడు. అనంతరం మబ్బులను వీడి కారు చీకట్ల నడుమ ఎరుపు రంగులో దగ దగ మెరిసిపోతూ కనిపించి అబ్బురపరిచాడు. ఈ దృశ్యాన్ని చూడడానికి ప్రజలు ఆసక్తి కనబరిచారు. ఈ అద్భుత దృశ్యాన్ని ఆదిలాబాద్ జిల్లా జనంసాక్షి ప్రతినిధి ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ ఆదివారం అర్ధరాత్రి తన కెమెరాలో బంధించాడు. సంపూర్ణ చంద్రగ్రహణం వరంగల్ ఉమ్మడి జిల్లాలో పలువురిని కనువిందు చేసింది. ఆదివారం రాత్రి 9: 56 గంటలకు ప్రారంభమైంది. సోమవారం ఎక్కువ జామున 1:26 గంటలకు పూర్తయింది. చంద్రగ్రహణం క్రమక్రమంగా చంద్రుడిని భూమి నీడ కమ్మేయడం స్పష్టంగా కనిపించింది. డాబాలపైకి ఎక్కి చంద్రగ్రహణాన్ని వీక్షించారు. కొందరు చంద్రగ్రహణ దృశ్యాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు.

# జాయింట్ పట్టాలకు మోక్షం లేదా?

- జాయింట్ పట్టాల వివరాలు అధికారులకే తెలియకపోవడం విడ్డూరం
- ధరణిలోనూ ఆప్షన్ ఇవ్వలేదు
- భూభారతిలోను ఆప్షన్ లేక రైతుల తిప్పలు



బెల్లంపల్లి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) : రేవంత్ సర్కార్ రైతుల కోసం భూభారతి చట్టాన్ని తెచ్చింది. భూభారతి చట్టం అమలు కోసం జీపీఓలను నియమించింది. భూభారతి చట్టం ద్వారా అన్ని రకాల భూ సమస్యల పరిష్కారానికి ఆన్లైన్ లో ఆప్షన్లను ఇచ్చింది. కాని జాయింట్ పట్టా దారులకు మాత్రం నిరాశే మిగిల్చింది. జాయింట్ పట్టా విడదీయడానికి ఎలాంటి ఆప్షన్ ఇవ్వక పోవడంతో జాయింట్ పట్టాదారులైన రైతుల్లో ఆందోళన నెలకొంది.

వార్త మెయిన్ 3లో

# సమన్వయంతో ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 08(జనంసాక్షి) : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 10, పెన్షన్ 09, ఉపాధి కల్పనకు 02, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనంసాక్షి) : ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్య వేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన పట్టా భూమి ఆన్ లైన్ లో నిషేధిత భూమి జాబితాలో చూపిస్తుందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు ఉండ్రాల ఎల్లయ్య తన దరఖాస్తులో జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణానికి చెందిన చకినారపు సావిత్రి తాను నర్సింగ్ శిక్షణ పూర్తి చేసుకుని కులాంతర వివాహం చేసుకున్నానని, కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, చెన్నూరు పట్టణంలోని శిశు మందిర్ వాడలో గల అంగన్వాడి లో అవకాశం ఉన్నందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు మండలం వెంకంపేట గ్రామానికి చెందిన బి. సమ్మయ్య తన కూతురుకు రెబ్బెన గురుకులంలో సీటు వచ్చిందని, నిరుపేద కుటుంబం అయిన తమకు ఆర్థిక స్తోమత లేనందున మంచిర్యాల జిల్లాకు బదిలీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఎంజాల కుమార్ మండలంలోని తాళ్ల గురుజాల శివారులో గల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గడ్ పూర్ గ్రామానికి చెందిన సోగల చందు తన కుమారుడు కోటపల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుతున్నాడని, రాకపోకలకు ఆర్థిక స్తోమత లేదని, తన కుమారుడికి హాజీపూర్ మండలం ముల్కల్ల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కు చెందిన ఆసంపల్లి చంద్రకళ తాను తన భర్త ఇద్దరు దివ్యాంగులమని, ఎలాంటి ఉపాధి ఆధారము లేదని, నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇండ్లలో అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రెడ్ మిషన్ క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి, అంగన్వాడీ కేజీబీవీల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం సెప్టెంబర్ 08 (జనం సాక్షి): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం ఇనుగుర్తి మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు మండలాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ద్వారా యూరియా పంపిణీని స్వయంగా పరిస్థితిని పరిశీలిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ జరగాలని క్యూ లైన్ లలో తోపులాట జరగకుండా పోలీసు సిబ్బంది గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు, కెజిబివిని తనిఖీ చేసి స్టోర్ గదిని పరిశీలించి నాణ్యమైన వంట పదార్థాలతో విద్యార్థులకు వంట వండి పెట్టాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. కేసముద్రం, ఇనుగుర్తి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్ రిజిస్టర్ స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలన్నారు. మిగతా 11లో..

# లైంగిక వేధింపుల నివారణ

## చట్టాలపై సమావేశం



**భూపాలపల్లి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** లైంగిక వేధింపులకు గురైనప్పుడు మౌనం వహించాల్సిన అవసరం లేదని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ మరియు జిల్లా సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణ, లైంగిక వేధింపుల నివారణ చట్టాల పై సోమవారం సమావేశం నిర్వహించారు. పట్టణంలోని సంఘమిత్ర కాలేజీలో జరిగిన కార్యక్రమంలో జడ్జి అతిధిగా పాల్గొని ప్రసంగించారు. పురుషులతో సమానంగా మహిళలకు కూడా చట్టాలు ఉన్నాయని తెలిపారు. ఎవరికైనా ఆపద సంభవిస్తే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సం ప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సం క్షేమశాఖ అధికారి మల్లీశ్వరి, సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న మహిళా సాధికారత కోఆర్డినేటర్ బి. అనూష, చైల్డ్ హెల్ప్లైన్ కోఆర్డినేటర్ జి. తిరుపతి, సఖి అడ్మినిస్ట్రేటర్ గాయత్రి, మమతా,పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై పనిముట్లు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 8, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నా యని నెన్నెల మండల వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన తెలిపారు. వ్యవసాయ యంత్రికరణలో భాగంగా ఎస్ఎంఏఎస్ పథకం ద్వారా 40 నుంచి 50 శాతం సబ్సిడీపై ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లను పంపిణి చేయనుందని వివరించారు. వ్యవసాయ పనిముట్లు అవసరం ఉన్న రైతు లు ఈ నెల 12 లోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు.

**వ్యవసాయ పనిముట్లు వివరాలు**: బ్యాటరీ స్ప్రేయర్లు 143 యూనిట్లకు గాను జనరల్ 93, ఎస్సి 28, ఎస్టీ 21.పవర్ స్ప్రేయర్లు 25 యూనిట్లకు గాను జనరల్ 16, ఎస్సి 5, ఎస్టీ 4. రోటవేటర్ 9 యూనిట్లకు గాను జనరల్ 6, ఎస్సి 2, ఎస్టీ 1. సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ 2 యూనిట్లకు గాను జనరల్ 1, ఎస్టీ 1. ట్రాక్టర్ డ్రాన్ ఇంప్లిమెంట్స్ 8 యూనిట్లకు గాను జనరల్ 5, ఎస్సి 2, ఎస్టీ 1. బండ్ ఫార్మర్ 1 యూనిట్ జనరల్. పవర్ వీడర్ యూనిట్ ఎస్సి. బ్రష్ కట్టర్ 1 యూనిట్ ఎస్సి. పవర్ టిల్లర్ 1 యూనిట్ జనరల్ కు కేటాయించినట్లు ఆమె వివరించారు.

# బిజెపి ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి

- బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ యాదవ్

**బచ్చన్నపేట సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంటేనే భారతదేశం అభివృద్ధి చెందుతుందని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ యాదవ్ అన్నారు . సోమవారం బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో సంపర్క్ అభియాన్ యోజన ఇంటింటికీ బిజెపి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల గురించి వివరించిన అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ పేదల ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని ప్రతి పథకం పేద ప్రజలకు అందే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పేదల కోసం జీఎస్టీ నీ తగ్గించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ప్రతి గ్రామంలో బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకాన్ని గడపగడపన తెలియజేయాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, మండల ఉపాధ్యక్షులు చక్రపాణి,జిల్లా నాయకులు బేజాడి సిద్ధులు, చంద్రమౌళి, మండల సీనియర్ నాయకులు కురెళ్ళ వెంకట్ రెడ్డి, మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# లంబాడి జాతిపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలి

- లంబాడి జేఏసీ జిల్లా నాయకుడు మాలోతు రమేష్ నాయక్



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** లంబాడీలు ఐక్యంగా ఉద్యమించి లంబాడి జాతి పై జరుగుతున్న కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ జిల్లా నాయకుడు మాలోతు రమేష్ నాయక్ అన్నారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్, చిల్పూర్ మండలాల నుంచి లంబాడి జాతి బిడ్డలు అందరూ శాంతి ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టి గాంధీ దగ్గర నుండి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసినసమావేశంలో మాలోతు రమేష్ నాయక్ మాట్లాడుతూ మా జాతిపై జరుగుతు న్న కుట్రలను ,కుతంత్రాలను రాజ్యాంగబద్ధంగా తిప్పి కొట్టాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును కొట్టివేయాలని, రాజ్యాంగంలో మా ఎస్టీ జాతికి కల్పించిన రిజర్వేషన్ను అలాగే కొనసాగాలని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు లంబాడీలను ఎస్టీ జాబితా నుండి వేరు చేయాలనిచూస్తే ఊరుకోమ ని, ఆదివాసులను గిరిజనులను వేరుచేయాలని చూస్తే ఊరుకునేదిలేదని, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామ ని అన్నారు. ఆదివాసులు- లంబాడి లు అన్నదమ్ముల ఉండేమాకు చిచ్చు పెట్టాలనుకుంటున్న తెల్లం వెంకట్రా వు,సోయం బాబురావు తీరు మార్చుకోవాలని అన్నా రు. లంబాడీలను, ఎస్టీ జాబితా లోనుండి తొలగించాల ని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తెల్లం వెంకట్రావు, సోయం బాపురావు చర్యలను లంబాడీల మీద చేస్తు న్న కుట్రలుగా పరిగణిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ని 60 లక్షలమంది లంబాడీల మనోభావాలు దెబ్బతీ యడమే పనిగా ,లంబాడీల మీద చేస్తున్నా కుట్రలను ధీటుగా ఎదుర్కుంటామన్నారు.మాహక్కులనుమేము కాపాడుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడ రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ నాయకులు గుగులోతు మధు నాయక్, భూక్య స్వామి నాయక్,భూక్య సుంద ర్ నాయక్, గుగులోతు నాగేందర్ నాయక్, భూక్య హారం, మాలోతు శ్రీను,రాకేష్,భూక్య సురేష్, గుగులో తు పంతు,భూక్య భద్రమ్మ,గుగులోతు సమ్మన్న, బట్టు రెడ్డి నాయక్, గుగులోతు మోహన్ నాయక్, యాదగిరి, శ్రీను, భూక్య రాజు, భూక్య మోహన్ నాయక్, మల్లు రవి నాయక్, గుగులోతు బాలాజీ నాయక్,భూక్య విజయ్ నాయక్, భూక్య సంతోష్, నునావత్ రవి, రాజశేఖర్, వరుణ్, పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై గుంతలను పూడ్చాలి

– సిపిఎం పార్టీ



**మంగపేట సెప్టెంబర్ 08(జనంసాక్షి):** ఏటూరునాగారం నుండి రాజుపేట వరకు గల జాతీయ రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను పూడ్చాలని సోమవారం మండల కేంద్రంలోని కోమటిపల్లి క్రాస్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి దావూద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటూర్ నాగారం, బూర్గంపహాడ్ జాతీయ రహదారి వెంట నిత్యం వేలాది వాహనాలు ప్రయాణం కొనసాగిస్తాయని అలాంటి జాతీయ రహదారిపై ఇసుక దోపిడీకి అలవాటు పడ్డ లారీలకు ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడం వలనే లారీలో ఇసుక అధిక లోడు లతో సమయాపాలన పాటించకుండా తరలించడం వల్లనే రోడ్లపై భారీ గుంతలు ఏర్పడుతున్నాయని వారన్నారు. ఈ విషయం ప్రభుత్వానికి తెలిసిన కూడా పట్టించుకోకపోవడం హేయమైన చర్య అని వారన్నారు. ఈ భారీ గుంతల వలన ద్విచక్ర వాహనదారులు, ఆటోవాలాలు తమ ప్రాణుల సైతం పోగొట్టుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయంపై ప్రభుత్వం పునః పరిశీలన చేసి ఇసుక లారీలను అదుపు చేయాలని రోడ్లపై వెంటనే మరమ్మతలను పూర్తీ చేయాలి వారు కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మంగపేట మండలశాఖ సీనియర్ నాయకులు ఎన్ఎస్ ప్రసాద్, ఎల్పి ముత్యాలు, సిఐటియు మండల నాయకులు మడే రవి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు పూణెం నాగేష్, సిపిఎం పార్టీ మండల నాయకులు మంగయ్య, పాల్గొన్నారు.

# సంచార విముక్త జాతుల దినోత్సవం

## జయప్రదం చేయండి



**సారంగాపూర్, సెప్టెంబర్ 08(జనంసాక్షి):** ఈ నెల రవీంద్రభారతిలో నిర్వహించే సంచార విముక్త జాతుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఓడ్ కుల అధ్యక్షులు పవర్ కైలాస్ పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందనీ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లుభట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హాజరు కానున్నారానీ తెలిపారు. సంచార జాతుల కలలు ప్రదర్శించబడతాయి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సంచార జాతులు యొక్క ఐక్యమత్యాన్ని చాటాలని కోరారు.ఈ కార్యక్రమానికి సం బంధించిన వాల్ పోస్టర్ నిర్మల్ లోని స్థానిక టీఎన్జీవో కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఓ డ్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పవార్ కైలాష్ అధ్యక్షతన మరియు నిర్మల్ జిల్లా సంచార జాతుల సమక్షం లో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తీపిరి శెట్టి శ్రీనివాస్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి సమ్మయ్య , రాష్ట్ర కోశాధికారి సిద్దుల రవీం దర్ నిర్మల్ జిల్లా లోని ఒడ్ కులస్తులు సంజు,నాగోరావు,తిరుపతి, శేఖర్, ఆకాశ్, గణేష్,రాజు మరియు గీసాడి శుభాష్ గారు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 8, (జనంసాక్షి):** ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న అవారి మౌనికను సోమవారం ఘనంగా సన్మానించారు. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని లోటస్ పాఠశాలలో మౌనిక పాఠాలు బోదిస్తుంది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయులలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మౌనిక ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ మద్దెర్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌనిక గత పదేళ్లుగా పాఠశాలలో విద్యను బోధిస్తూ వందల మంది విద్యార్థులను తీర్చిదిద్దారని అన్నారు. నాణమైన విద్యనందిస్తూ, భవిషత్ ని తీర్చి దిద్దడంలో తమ వంతు పాత్ర పోషించారని, ఇక ముందు కూడ ఇదే స్పూర్తితో విద్యార్థులను తీర్చిదిద్దుతామని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కొండపర్తి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయురాళ్లు జ్యోతిర్మయి, సుమశ్రీ, వనిత, అనులేఖ, రూప, పుష్పలత, ధనలక్ష్మి, నవ్య పాల్గొన్నారు.



# అక్షరాస్యతే నిజమైన ఆభరణం



• ప్రధానోపాధ్యాయులు అనంతరావు

**మరిపెడ సెప్టెంబర్ 8(జనంసాక్షి):** ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా అక్షరాస్యత దినోత్సవం జరుపుకుంటామని మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు అన్నారు. ఈ రోజును యునెస్కో 1966లో అధికారికంగా ప్రకటించింది. విద్యా హక్కు ప్రతి మనిషికి లభించాల్సిన మౌలిక హక్కు. కానీ ప్రపంచంలో ఇంకా కోట్లాది మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. అందుకే ఈ దినోత్సవం ద్వారా ప్రజల్లో విద్యపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశంమని మన దేశంలో కూడా అక్షరాస్యత శాతం క్రమంగా పెరుగుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలు, పేదరికం, బాల కార్మికత్వం కారణంగా చాలా మంది పిల్లలు పాఠశాల దూరం అవుతున్నారని విద్యతోనే వ్యక్తిగత అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సమాజంలో సమానత్వం సాధ్యం అవుతాయని ఈ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాయి అని. ప్రతి ఒక్కరూ విద్యావంతులవుతేనే దేశం నిజమైన అర్థంలో అభివృద్ధి సాధిస్తుంది. అక్షరాస్యతను అందరికీ చేరేలా చేయడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య జహెదా, సురేష్, బాబురావు, అనిత, రాజకుమారి, సుధ, భువనేశ్వరి, శంకర్, సుజాత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

## చిత్రపటానికి పాలాభిషేకం



**పెంచికల్ పేట్ సెప్టెంబర్ 8,(జనంసాక్షి):** దేశంలో జీఎస్టీ పై సంస్కరణలు తీసుకువచ్చిన భారతదేశ ప్రధాన మంత్రి, నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజేపి నాయకులు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు. కుకూడే. రాజేష్ మాట్లాడుతూ, పేద మధ్యతరగతి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా దసరా,దీపావళి కానుకగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ జీఎస్టీ పై సంస్కరణలు తీసుకురావడం హర్షించదగిన విషయమని అన్నారు. రైతుల నుంచి వ్యాపారుల దాకా, ఇళ్ల నుండి కంపెనీల దాకా,అందరికీ లాభదాయకమన్నారు. అట్టడుగు వర్గాల పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బిజేపి ప్రభుత్వం పని చేస్తుందని దేశ ప్రజలకు నరేంద్ర మోడీ చారిత్రాత్మక దీపావళి బహుమతి ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుకుడే రాజేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు బోట్టుపల్లి హరీష్, మండల అధ్యక్షులు పాలే సంతోష్మోర్చా మండల అధ్యక్షులు పాగిడి. కాంతారావు, ఓబీసీ మోర్చా, మండలఅధ్యక్షులు భుజంగరావు, నాయకులు, ఘణపురం. నాగేష్ ,బీజేవైఎం సభ్యులు పురుషోత్తం,బాపూజీ, రవీందర్, అజయ్ రాజన్న, ప్రసాద్ నాన్నయ్య, నరేష్, వెంకన్న, పాల్గొన్నారు.

# సేఫ్టీలో బహుమతులు గెలుచుకోవడం అభినందనీయం



**– భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**

**భూపాలపల్లి , సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి కేటీకే 5 ఇంక్లైన్ గని , జీవిటీసీ యందు 55 వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు సందర్భంగా నిర్వహించిన పోటీలలో సింగరేణి వ్యాప్తంగా గ్రూప్ -2 అండర్ గ్రౌండ్ మైన్స్ లో ఫ్రస్ట్ ఏరియా విభాగంలో ప్రథమ బహుమతి , శ్యాండ్ స్థావింగ్ ఆపరేషన్స్ విభాగంలో మూడోవ బహుమతి , జీవిటీసి ఓవరాల్ గా లో ప్రథమ బహుమతి సాధించినందుకు గాను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కేటీకే 5 ఇంక్లైన్ జీవిటీసీ ఉద్యోగులను , అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జీఎం మాట్లాడుతూ. సేఫ్టీ లో బహుమతులు గెల్చుకోవడం చాలా అభినందనీయమని,ఈఅవార్డు సాధించినందుకు మీ అందరితో మాట్లాడే అవకాశం కలిగినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని, భద్రతా పట్ల మనం ప్రతి ఒక్కరూ తీసుకుంటున్న కట్టు దిట్టమైన చర్యలు మన సంస్థకు, ఉద్యోగులకు, మన కుటుంబానికి చాలా అవసరమని, భద్రతా ఏ ఒక్క వ్యక్తి లేదా విభాగానికి చెందినది కాదని , మొత్తం మన భవిష్యత్తుకు సంబంధించినదని,మన జీవితాలు, పనితనం, ప్రగతి భద్రతపై ఆధారపడి ఉంటాయన్నారు. గత సంవత్సరాల్లో మనం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని, అధిక కృషితో భద్రతా ప్రమాణాలు నిలబెట్టుకున్నాం. ఈ 55వ భద్రతా పక్షోత్సవాల విజయ వేడుక సందర్భంగా, భద్రతా అంశాలలో అగ్రగామిగా నిలిచిన ఉద్యోగులందరికీ అభినందనలు. మీరు చూపిస్తున్న భద్రతతో సాధించిన ఉత్పత్తిని, జాగ్రత్తలు, మరియు బాధ్యతలతోనే సంస్థ ప్రగతి సాధిస్తోంది. మీ ఈ కృషిని వచ్చే సంవత్సరం కూడా ఇలాగే కొనసాగించాలని ఆశిస్తున్నాను. భద్రతా పక్ష వేడుకలో బహుమతులు అందుకున్న ప్రతి ఉద్యోగి కి నా హృదయపూర్వక అభినందనలు. మీరు చూపించిన శ్రమ, నిబద్ధత, చైతన్యం సంస్థకు మార్గదర్శకాలు అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమలలో ఏరియా ఎస్ఓటు జీఎం ఎస్.కవీంద్ర , కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి రవీందర్, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, గని మేనేజర్ అనుగ్రహ్ నారాయణ్ , గ్రూప్ ఇంజనీర్ సారంగపాణి ,సి ఎం ఓ ఏ ఐ ప్రతినిధి రమేశ్ , గని సంక్షేమ అధికారీ సందీప్ ,సేఫ్టీ ఆఫీసర్ చంద్ర శేకర్ , జీవిటిసి మేనేజర్ రామన్ సింగరేణి అధికారులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామాఖ్య దేవిని దర్శించుకున్న చల్లా దంపతులు



**పరకాల, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** అస్సాంలోని గౌహతిలో నీలాచల్ పర్వతంపై కొలువైన కామాఖ్య దేవి అమ్మవారిని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తన పుట్టినరోజు శక్తిపీఠాలలో ఒకటైన, స్త్రీ శక్తి స్వరూపమైన కామాఖ్య వరదాయిని అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు



**పరకాల, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం రోజున బిఆర్ఎస్ నేతలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ భవానీ సమేతకుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్టాండ్ కూడలిలోబాణాసంచా కాల్చి, కేక్ కటింగ్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డికి బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ తరుపన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు , మాజీ ప్రజా ప్రతినిధులు ,నాయకులు,యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శ



**మహాముత్తారం సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. సోమవారం మండలంలో మాదారం గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ నాయకుడు దాసరి వెంకట స్వామి (జంగు) ఇటివల మరణించగ వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రప టానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఎంతో మనోధైర్యా న్ని కల్పించారు.అనంతరం కార్యకర్తలతో కలిసి భోజనం చేసిన వారి కుటుంబ సభ్యులకు ఎంతో ధైర్యాన్ని చేకూర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మండల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు

**నడికూడ, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ అష్ట ఐశ్వర్యాల తో ఉండాలి అని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి , సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జైపాల్ రెడ్డి, మచ్చ రవీందర్, సుధాటి వెంకటేశ్వర్ రావు,నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు,మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి, రావుల కిషన్,మండల యూత్ నాయకులు ముస్కే రాము,గుడికంధుల శివ,దురిశెట్టి వెంకటేష్, తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి,బియ్యాలా ప్రశాంత్ రావు,కౌకొండ మాజీ ఎంపీటీసీ మేకల సతీష్,రాయపర్తి మాజీ సర్పంచ్ రావుల సరితరాజిరెడ్డి,ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల అధ్యక్షులు డైగ రాజు, తోగరు శ్రీనివాస్, ఇల్లందుల నాగరాజు, నారగాని రాకేష్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోడిశెల శ్రీహరికి ప్రశంస

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 8, (జనంసాక్షి):** బెల్లంపల్లికి చెందిన కవి, రచయిత గోడిసెల శ్రీహరి మహా కవుల జయంతోత్సవంలో ప్రశంసలందుకున్నారు. హైద్రాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియం భాస్కర అడిటోరియంలో మహాకవుల జయంతోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ కవి సమ్మేళనం మాతృధార కవితల సంకలనం పుస్తకాలను ప్రముఖ కవి రచయిత నందిని సిద్ధారెడ్డి, నేటినిజం ఎడిటర్ కవి ఆవిష్కరించారు. ఇందులో ప్రధానంగా అమ్మ మీద రాసిన కవులకు పురస్కరాలు అందజేశారు. బెల్లంపల్లికి చెందిన కవి, రచయిత గొడిసెల శ్రీహరికి ప్రశంస పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాతృధార పుస్తకాన్ని కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కవి రచయిత ఉమ మహేశ్వర్రావు, రిటైర్డ్ ఐజి ఇక్బల్, కవి రచయిత పొట్లూరి హరికృష్ణ కలిసి అందచేసి సత్కరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కవులు తమ కవితలను వినిపించారు.



# 99 జీవోను రద్దు చేయాలి

- పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**పాలకుర్తి, సెప్టెంబర్ 08(జనంసాక్షి):** మాలలను ఆర్థికంగా అణిచి వేసేందుకు తీసుకువచ్చిన కుట్ర పూరిత జీవో 99ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సోమవారం నియోజకవర్గ కేం ద్రమైన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం నియోజకవర్గం ఇంచార్జీ ఎనమాల రాకేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకణ పూర్తయిన తర్వాత మాలలను 26 కులాల జాబితో ఉంచారని, దీంతో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో 30 ద్వారా ఎస్సీలలో రోస్టర్ విధానం ఉత్తర్వును జారీ చేశారని తెలిపారు. ఈ విధానం వల్ల మాలలకు ఇంజనీరింగ్ మెడికల్, పీహెచ్డీ సీట్లలో తీవ్ర అన్యాయం జరుగుతుందని వాపోయారు, ప్రభుత్వం వెంటనే జీవో 99 రద్దు చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల వెంకన్న, ప్రభాకర్, రాంపల్లి, శ్రీనివాస్, ప్రవీణ్, నరసింహ, సునిల్, రవి. నగేష్, దినేష్. తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**పాలకుర్తి, సెప్టెంబర్ 08(జనంసాక్షి):** మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమి కోన్నత, ప్రాథమిక, ప్రభుత్వ రెసిడెన్షియల్, ప్రైవేటు పాఠశాలల్లో విధులు నిర్వర్తి స్తున్న ఉపాధ్యాయులను సోమవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశం హాలు లో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరి ంచుకొని 22 మంది ఉపాధ్యాయులను ఘనంగా శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా తహసీల్దార్ నాగేశ్వరాచారి హాజరై మాట్లాడు తూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని గుర్తు చేశారు. సమాజాహితం కోసం ఉపాధ్యాయులు పని చేయాలని సూచించారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదే విధంగా అనుబంధాల గురించి తెలియ పరచాలని అన్నారు. అప్పుడే అందమైన జీవితం ఏర్పడుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీం దర్, ఎంఈవో పోతుగంటి న ర్సయ్య, ఉపాధ్యాయులు రమేష్, వెంకటయ్య. శైలజ, అంజయ్య, వెంకటేశ్వర్లు, దేవేందర్, తండ మల్లయ్య. తదితరులు ఉన్నారు.

## వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



**కాసిపేట సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం,వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, సమావేశం నిర్వహించారు. రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు 2025 ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ జాబితా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ జాబితా అభ్యంతరాలపై వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నుండి మైదం రమేష్, బిఆర్ఎస్ పార్టీ నుండి అగ్గి సత్తయ్య, సిపిఐ నుండి దాగం మల్లేష్, తెలుగుదేశం పార్టీ నుండి భీమయ్య, అధికారులు ఎంపీ ఓ, షేక్ సప్దార్ అలీ, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలి

- ఎంపీడీవో ఆంజనేయులు



**పరకాల, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** పరకాల మండల పరిషత్ రెడ్డి అధి కారి ప్రతి ఆంజనేయులు సోమవారం రోజున తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశా ల ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల లో విద్యార్థులకు వడ్డిస్తున్న బోజనం, స్టోర్ రూమ్, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజా కూరగాయలతో నాణ్య మైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు మెకల రవి, సిలివేరు చిరంజీవి, ఎడ్ల భరత్ కుమార్, జన్నారం శంకర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తల్లం వెంకట్రావు, సోయం బాబురావులను పార్టీ నుండి తక్షణమే తొలగించాలి

- ఎల్ హెచ్ పిఎస్ నగార భేరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రాంమూర్తి నాయక్



**మరిపెడ సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** గిరిజన తెగల మధ్య గొడవలు సృష్టి స్తున్న తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను పార్టీ నుండి తొలగిం చాలనిఎల్ హెచ్ పిఎస్ నంగార భేరి మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడె ంట్ భూక్య రాంమూర్తి నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో భూక్య సుధాకర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎల్ హెచ్ పిఎస్ నంగార భేరి లంబాడ హక్కుల పోరాట సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య గొవడలు సృష్టిస్తున్న తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను వెంటనే పార్టీ నుండి తొలగించాలన్నారు. సోయిలేని బాబురావు నీవు ఎప్పుడైన రాజ్యా ంగం చదివినావా, చదివి ఉంటే ఇలా కులాల మధ్య చిచ్చు పెట్టరని అన్నా రు. సొంత రాజకీయ లాభాల కోసం అమాయక ప్రజలను మోసం చేస్తారా అని అన్నారు. మా వేషధారణ, భాషా యాస, సంప్రదాయాలను చూసి అనేక పోరాటాలు చేసిన తర్వాత గతంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీలుగా గుర్తించి రిజర్వేషన్ కల్పించారన్నారు. ఏ ప్రభుత్వమైన ఏ కులానికైన రిజర్వేషన్ కావాలంటే ఇచ్చే విధంగా సహకరిస్తుంది తప్పా ఉన్న రిజర్వేషన్లను తొలగిం చరని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందంటే అది కేవలం లంబా డీల వల్లనే అని సిఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. లంబాడీ జాతీపై ప్రేమ ఉంటే తక్షణమే వారిని పార్టీ నుండి తొలగించాలని, లేనిపక్షంలో సంఘం కార్యచరణ ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సూక్యానాయక్, సురేష్ నాయక్, సోమ్లా నాయక్, లచ్చిరాం నాయక్, హరి నాయక్, సంధ్యా నాయక్, దామ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకున్న మహిళలకు వ్రాత పరీక్షలు

**నస్పూరు (జనంసాక్షి):** సింగరేణి సేవా సమితి వారి ఆధ్వర్యంలో 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో వివిధ వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకున్న మహిళ లకు ఈ నెల 10వ తేదీన ఖాదీ గ్రామ్ ఉద్యోగ్ వారి ఆధ్వర్యంలో వ్రాత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా సింగరేణి డిజీఎం పర్సన ల్ ఒక ప్రకటనలో తెలిపారు.నస్పూర్ కాలనీ సెంటర్ లో నేర్చుకున్న వారికి ఉదయం 10.00 గంటలకు నస్పూర్ సేవాభవన్ లో,శ్రీరాంపూర్ కాలనీలో నేర్చుకున్న మహిళలకు ఉదయం 11.00 గంటలకు ప్రగతి స్టేడియంలో గల సిఇఆర్ క్లబ్‌లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కావున వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకున్న మహిళలు హాజరు కావాల్సిందిగా కోరడమైంది.

## రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



**కాసిపేట సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** కాసిపేట మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్,8 తరగతి విద్యార్థి జక్కుల అశ్విన్, రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మి ంటన్ పోటీలకు ఎంపికైనట్లు, ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. విద్యార్థి అశ్విన్ ను ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్, పాఠ శాల సిబ్బంది అభినందించారు. కుంగ్ ఫు అసోసియేషన్ వారు మందమర్రి సి. ఐఎస్ఎఫ్ బరాక్స్ నందు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి రెండవ ఓపెన్ కుంపు , కరాటే ఛాంపియన్షిప్ పోటీలో స్వర్ణ పథకం సాధించిన ఎం అశ్విత, పి నేహా, ఆర్ మనస్విని, రజక పతాకం సాధించిన బి సింధు, ఎస్ కీర్తన, బి అక్షర, బి హన్సిత, కేల్ లౌక్య శ్రీ లను కరాటే మాస్టర్ కె రవిని ప్రిన్సిపాల్, పిడి శ్రీనివాస్ ఉపాధ్యాయులు అభినందించారు.

## మానవ అభివృద్ధికి, సమాజ వికాసానికి తొలి మెట్టు విద్యాలి




**బోథ్, సెప్టెంబర్ 08(జనంసాక్షి):** మానవ అభివృద్ధికి, సమాజ వికాసానికి తొలి మెట్టు విద్యా అని వాగ్దేవి కళాశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు.. మానవ హక్కుల స్వేచ్ఛను ఆస్వాదించడానికి విపక్షత లేని సమాజ నిర్మాణానికి అక్షరాస్యత అవసరమన్నారు. వ్యక్తులతో సామరా స్యపూర్వక సంబంధాలు నెలకొల్పి విస్తృత జ్ఞానం, నైపుణ్యాలు,విలువలను పొందడానికి ఇది పునాది అని విశ్రాంత మండల విద్యాధికారి పోశెట్టి అన్నారు..కార్యక్రమంలో అధ్యాపకులు కార్తీక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఆఫీసర్ కు సన్మానం



**సారంగాపూర్, ఆగస్టు 8 (జనంసాక్షి):** గ్రామీణ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ గా ఆరు సంవత్సరాల నుండి సేవలందించిన విశాల్ కు సోమవారం ఐకెపి ఆ ధ్వర్యంలో గ్రామస్తులందరూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలి పారు.జామ్ నుండి అదిలాబాద్ గాదిగూడకి ట్రాన్స్ఫర్ అయినట్లు తెలిపారు. ఖాతాదారులతో ఎంతో సన్నిహితంగా పనిచేసి ప్రజల మెప్పును పొందారు.

## సుప్రీంకోర్టులో వేసిన పిటిషనల్ రద్దు చేయాలి



**పాలకుర్తి, సెప్టెంబర్ 08(జనంసాక్షి):** ఎస్టీ కేటగిరి నుంచి లంబాడీలను తొలగించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, సోయం బాబూరా వులు సుప్రీం కోర్టులో వేసిన ఫిటిషన్ వెంటనే రద్దు చేయాలని, లంబాడ జాయింట్ యాక్షన్ కమిటి రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్, మహేందర్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ చౌరస్తాలో లంబాడీల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబా డీల మనోభావాలను దెబ్బతీసే విధంగా తెల్లం వెంకట్రావ్, సోయం బాబూ రావుల వైఖరి ఉందని ఆరోపించారు. సుప్రీం కోర్టులో ఫిటిషన్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న ఉమ్మడి వరంగల్ లో నిర్వహి స్తున్న భారీ ర్యాలీ కి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున లంబాడీలు తరలిరా వాలని కోరారు.ఈ సమావేశంలో జైసింగ్, వెంకట్ నాయక్, సురేష్ నాయక్, నాగరాజు నాయక్, దేవేందర్, చత్రు నాయక్, అంజన్న ఉన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

మండల విద్యాశాఖ అధికారిని సరళ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ను మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ పంపిణీ చేశారు. జల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు జగన్మోహన్ తన స్నేహితుడు వంగేటి రక్షిత్ సహకారంతో పాఠశాల విద్యార్థులకు రూ. 3 వేల 500 విలు వచేసే వాటర్ బాటిల్స్ ను సోమవారం విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే తిధి భోజనంగా పులిహోర, పాయ సంను ఉపాధ్యాయురాలు పద్మ విద్యార్థులకు అందించారు. అలాగే అలింకో వారి సహకారంతో సిడ బ్ల్యూషన్ విద్యార్థులకు టీచింగ్, లెర్నింగ్ మెటీరి యల్ ను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.

# సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల పై సెప్టెంబర్ 11,12 న ఓటింగ్



**భూపాలపల్లి, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియా గనుల యందు సమావేశాలు ప్రధానంగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నెరవేర్చాలని సెప్టెంబర్ 11, 12 తేదీలలో బ్యాలెట్ ఓటింగ్ లో కార్మికులందరూ పాల్గొని సొంతింటి కల కోసం ఓట్లు వేయాలని ఈ క్యాంపెయిన్ చేశారు . కేటీకే 1ఇంక్లైన్లో గేట్ మీటింగ్ నిర్వహించగా ఈ సమావేశానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 40,000 మంది సింగరేణి కార్మికుల శ్రమ ఫలితంగా వేలకోట్ల రూపాయల లాభాల్లో సంస్థ ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్లు డివిడెంట్ రూపంలో సింగరేణి చెల్లిస్తూ ఉన్నది. ఇంత శ్రమ చేస్తున్న సింగరేణి కార్మికులకు మాత్రం సొంత ఇల్లు లేకుండా అనేక రకాల ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది అన్నారు. మొత్తం సింగరేణి వ్యాప్తంగా 18 వేల కోటర్సు పడవుబడి ఉన్నాయి, అలాగే 32వేల క్వార్టర్స్ రిపేర్లతో శిథిలావస్థకు చేరుకొని ఉన్నాయి ఇవే కాకుండా 1360 ఎకరాల భూమి సింగరేణి అందుబాటులో ఉంది . ఈ ల్యాండ్స్ లో ఈ క్వార్టర్స్ లో కార్మికులకు సొంత ఇల్లు 250 గజాల స్థలం కేటాయించి 25 లక్షల రుణం ఇచ్చేందుకు సింగరేణి ముందుకు రావాలని డిమాండ్ చేశారు . ఇన్కమ్ టాక్స్ ని కార్మికులకు తిరిగి చెల్లించాలని కోరారు, వీటితో పాటు లాభాల వాటా వెంటనే డిక్లేర్ చేసి కార్మికులకు 35% లాభాల వాటా చెల్లించాలని కోరారు. ఇవే కాకుండా సుమారు 20 డిమాండ్ల పైన ఈ నెల 11, 12 తేదీల్లో బ్యాలెట్ ఓటింగ్ తో పాటు సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సింగరేణి ప్రాంతంలో జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేస్తున్నాం ఈ కార్యక్రమంలో కార్మికులందరూ సంఘాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. కేంద్ర ప్రభుత్వము సింగరేణి సంస్థ మనుగడని ప్రశ్నార్థకం చేస్తా ఉన్నదని అన్నారు. కొత్త బావులు కేటాయించకుండా కొత్త వాళ్లకు ఉద్యోగాలు లేకుండా రాబోయే కాలంలో సింగరేణి సంస్థ మనుగడని ప్రశ్నార్థకం చేస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా 42 వేల కోట్ల రూపాయలు సింగరేణికి చెల్లించవలసి ఉంటే అవి చెల్లించకుండా సింగరేణి నష్టాలపాలు చేస్తున్నదని అన్నారు. పైగా సింగరేణి సొమ్ముతో అనేక రకాలుగా వాడుకుంటున్నారని కూడా విమర్శించారు. దీంతోపాటు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు అనేకమంది సింగరేణి ఆస్తులను అన్యాక్రాంతం చేసుకుంటున్నారు. ఆక్రమించుకుంటున్నారని అన్నారు.సింగరేణిలో అవినీతిని నిర్మూలించాలి పారదర్శకతను పెంచాలి అని డిమాండ్ చేయడం జరిగింది .ముఖ్యంగా సింగరేణి సంస్థ కార్మికులకు ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు కోసం క్వార్టర్ కేటాయించాలి లేదా 250 గజాల స్థలం ఇచ్చేదాకా ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా సిఐటియు నాయకత్వం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమాల్లో సింగరేణి కార్మికులు సంఘాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చెయ్యాలి. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ కంపేటి రాజయ్య , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, దేవేందర్, శేఖర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్స వ వేడుకలు



**చిట్యాల సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**సమాజంలో తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదే అని తహసీల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపిడివో జయశ్రీ అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం ఘన ంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈసందర్భంగా వారు మాట్లా డుతూ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. గురువుకు మించిన దైవం ఈ లోకంలో లేదని అన్నారు .ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులు నిలుస్తున్నారని అన్నారు. విద్యా రంగంలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి, సత్కరించడం మంచి అనుభూతి అన్నారు. ఉపాధ్యాయుల మోటివేషన్ వల్లే అన్ని శాఖల్లో ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని, ఉపాధ్యాయులు కృషిని అభినందించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 15మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా మెమెంటోతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోల్కొండ భిక్షపతి, రూపినీరాణి, గిరగాని కృష్ణ, వాసంతి, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత లింగయ్య, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, జిల్లా అవార్డు గ్రహీత సుధాకర్, ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై అందరూ నడుం బిగించాలి



**కాళేశ్వరం , సెప్టెంబర్ 09,( జనం సాక్షి ).** భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు దొరికల రాజేందర్ అధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు గ్రీన్ వారియర్ జె వి ఎన్ చంద్రశేఖర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు సువర్ణ, జ్యోతి, శ్రీధర్, సమ్మయ్య పాల్గొన్నారు. భూగోళంపై సమస్త ప్రకృతి వ్యవస్థలను పరిరక్షిస్తూ వాటిని భవిష్యత్తు తరాలకు అందించాలని లక్ష్యంతో ప్రపంచ దేశాలు పర్యావరణ దినోత్సవ నిర్వహించి 50 సంవత్సరాలు నిండినట్లు ఈ సందర్భంగా చంద్రశేఖర్ తెలిపారు. ఒకే ఒక్క భూమి నినాదంతో పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన నిర్వహిస్తున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు.

# నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

### మండల విద్యాశాఖ అధికారి పాదెం మేనక

### ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**మంగపేట సెప్టెంబర్ 08(జనంసాక్షి)**విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల మీదనే ఆధారపడి ఉంటుందని ఉపాధ్యాయులే భావితరాల నిర్మాతలని మండల విద్యాశాఖ అధికారి పాదెం మేనక అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవానికి మండల పరిధిలోగల తిమ్మంపేట, కమలాపురం కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు బిక్షం గౌడ్, గద్దె శ్రీనివాస్ లు వివిధఉపాధ్యాయ సంఘాల బాధ్యులు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా పనిచేస్తూ, నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని అలాగే మండల స్థాయిలో అవార్డు గ్రహీతలు జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో గురువులకు సముచితమైన స్థానం ఉందని ప్రస్తుత పరిస్థితిలో ఉపాధ్యాయులు వైవిధ్య భరితమైన బోధనా పద్ధతులను అలవర్చుకుంటూ ఇంకా ఎక్కువ శ్రమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వారు కోరారు. అనంతరం మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన పాయం భాగ్యలక్ష్మి, నాగేశ్వరరావు, ప్రవీణ్, లక్ష్మయ్య, సుమలత, నాగరాజు, వనిత, రఘుపతి మండల వనరుల కేంద్రం డాటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీధర్ లను మెమొంటో శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## పోలింగ్ కేంద్రాల పై రాజకీయ నాయకులతో సమావేశం

## ఇంచార్జీ ఎంపీడీఓ రాంమూర్తి



**మల్హర్, సెప్టెంబర్ 08(జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమ వారం మండల కేంద్రమైన తా డిచెర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపి డిఓ రాంమూర్తి అధ్యక్షతన ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను పురస్కరించుకుని పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై ఓటరు జాబితాపై చర్చించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు, కె. చంద్రయ్య, బిఆర్ఎస్ మం డల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోట రవి, అన్నంనేని మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ఆదిలాబాద్ (ప్రతినిది.( జనంసాక్షి):** ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శప్రాయం అని రిటైర్డ్ ప్రొఫెసర్ సల్ల విజయబాబు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కే ఆర్కే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం లో మండలం విద్యాధికారి సోమయ్య తో కలిసి పాల్గొన్నారు.ఈ మేరకు ఉపాధ్యా యుల ను సన్మానించారు. అంతకు ముందు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ దేశానికి భావి భారత పౌరులను తీర్చి దిద్దే వారే గురువులన్నారు. ఒక డాక్టర్, ఇంజనీర్, శాస్త్రవేత్త ల విజయం వెనక గురువే ఉంటారన్నారు. తల్లి దండ్రుల తర్వాత గురువే ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రతి విద్యార్థి బాల్య దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఏసి టి ఓ మహేష్ కుమార్, ఎం ఈ ఓ సోమయ్య, ప్రధానోపాధ్యా యులు నర్రా నవీన్ యాదవ్, ఉపాధ్యాయులు నీలమ్మ, శృతి,శ్రావణి, శ్రీరామ్, సునీత కిరణ్, కిషోర్‌చాత్రో పాధ్యాయులు మల్లికార్జున్, నివాస్, జ్ఞానేశ్వర్, కార్తీక్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 8, (జనంసాక్షి)** వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలని తెలం గాణ వ్యవ సాయ కార్మిక సంఘం (బికేయంయు) ఆధ్వర్యంలో సోమవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బికే ఎంయూ నాయకులు మాట్లాడుతు వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి 2 లక్షల 70 వేల కోట్లు కేటాయించి, సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించాలన్నారు. రోజుకు రూ.700 కూలి ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప జేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, వ్యవసాయ కార్మిక కుటుంబానికి రూ. 12000 ఇవ్వాలన్నారు. సామాజిక పెన్షన్లను 4 వేలకు, వికలాంగులకి పెన్షన్ రూ.6000కు పెంచాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.6000 పెన్షన్ ఇవ్వాలన్నారు. మహిళలకు గృహ లక్ష్మీ పథకం కింద నెలకు రూ. 2500 ఇవ్వాలనీ, పేదలు సాగు చేసుకుంటున్నా భూములకు, ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు మహిళలకు, ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు రూ.6 లక్షలు ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో నాయకులు బాపు, జిల్లా కార్యదర్శి మాణిక్యం, బానేష్, రాజమౌళి, లక్ష్మీనారాయణ, నరసయ్య, రాజేష్ పాల్గొన్నారు.

## లయన్స్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా జాడి శ్రీనివాస్



**ఖానాపూర్ సెప్టెంబర్ 08 (జనం సాక్షి)** లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతి యేడు ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే ప్రతిష్టాత్మకమైన అవార్డును ఈ సంవత్సరం మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మస్కాపూర్ గణితశాస్త్ర ఉపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ వరించింది. ఆదివారం రాజధాని నగరంలోని రవీంద్ర భారతిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి కె.లక్ష్మి నారాయణ, గవర్నర్ ఎ.అమర్నాథ్ ల చేతుల మీదుగా 2025 అవార్డును జాడి శ్రీనివాస్ అందుకొని సన్మానింపబడ్డాడు. చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్థూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఆయన తర్ఫీదులో 800 మంది విద్యార్థులు ఎన్. ఎం.ఎం.ఎస్ ఉపకారవేతనాలు, ప్రతి సంవత్సరం ఐ.ఐ.ఐ.టి సీట్లు సాధించడం, ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించటం, సెలవులు తీసుకోకపోవటే కాకుండా సెలవు దినాల్లో కూడా పనిచేయటం లాంటి ఉత్తమ లక్షణాలను పరిగణలోకి తీసుకొని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ జి.బాబురావు, ఉప గవర్నర్లు కె.విజయలక్ష్మీ , డి.నర్సింహారావు, టీచర్స్ హానరింగ్ కార్యదర్శి కె.ప్రతాప్ రెడ్డి జిల్లా చేర్ పర్సన్ కె.వెంకటేశ్వర్లు, ఖానాపూర్ క్లబ్ పి.ఎస్.టి లు ఎస్.వెంకట స్వామి, ఆర్.రాజశేఖర్, పి.రాంచంధర్ పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను స్వీకరించిన జాడిశ్రీనివాస్ ను పలువురు ఉపాధ్యాయులు క్లబ్ సభ్యులు అభినందించారు.

## ఈ నెల 10న స్థానిక సంస్థల తుది ఓటరు జాబితా

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 08 (జనంసాక్షి).**జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిప్యూటీ సిఈఓ రాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ పైన ఎస్సీ,ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** సింగరేణిలో పనిచేస్తున్న సులభ్ కార్మికులకు సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ ఈఎస్ఐ,ఈపిఎఫ్,బోనస్ అమలు చేయట్లేదని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగ డి.బ్రహ్మానందం మాట్లాడుతూ సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సులబ్ కాంట్రాక్టు కార్మికులకు బోనస్, ఈఎస్ఐ,ఈపిఎఫ్ సౌకర్యం కల్పించాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్( ఐఎఫ్టియు )ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగ పోరాటాలు చేస్తున్నామని, అయినప్పటికీ సింగరేణి యాజమాన్యం,సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ ఈఎస్ఐ, ఈపీఎఫ్,బోనస్ చట్టల ను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు.సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థలో పనిచేసే కార్మికులంతా దళిత వర్గానికి చెందిన ఎస్సి,ఎస్టి కార్మికులు మాత్రమే ఉన్నారని,కార్మికుల జీవితాలతోని సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ ఆటలడుకుంటు ఎలా ంటి హక్కులు లేకుండా పనిచేయించుకుంటుందని,సింగరేణి యాజమాన్యం గత సంవత్సరం నుండి సులభ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్,బోనస్ అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ నెరవేర్చడం లేదని అన్నారు.సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజర్ సంస్థ స్వచ్ఛంద సంస్థ పేరు తో దోపిడికి పాల్పడుతుందని,కేసు కోర్టులో ఉందని సాకుతో సింగరేణి యాజమాన్యం ఎలాంటి హామీలను నెరవేర్చే పరిస్థితి లేదు కనుక సోమవారం సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజర్ సంస్థ పైన హైదరాబాద్ లో ని ఎస్సీ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## లాభాల వాటాను వెంటనే ప్రకటించాలి



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** సింగరేణి సంస్థ కార్మికులకు 2024-25 ఆర్థిక సంవత్సర లాభాల వాటాను వెంటనే ప్రకటించి కార్మికులకు చెల్లించాలని టీఎస్టీయూసి ప్రధాన కార్యదర్శి మనీ రామ్ సింగ్ శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి సంస్థను లాభాల బాట పట్టించిన కార్మికులకు లాభాలలో 40%వాటా ప్రకటించాలని,కాంట్రాక్టు కార్మికులకు 20 వేలవరకు లాభాల వాటా చెల్లించాలని ఆగస్ట్ లో సీఎండి కి యూనియన్ ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించిన ఇంతవరకు యాజమాన్య స్పందించలేదని అన్నారు.కార్మికుల అక్రమ ట్రాన్స్ఫర్లను ఆపాలని,సొంతింటి పథకం అమలుపర్చాలని,ఖాళీ క్వాటర్లు రిటైర్మెంట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి తలారి రాజు,పట్టణ అధ్యక్షుడు గరిగంటి రాజయ్య, నాయకులు సులేమాన్,ౖగ్గని తిరుపతి,శ్రీనివాస్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



**మంగపేట సెప్టెంబర్ 08 (జనంసాక్షి)**మండలంలోని కమలాపురం గ్రామపంచాయతీ పరిధిలో మహిళ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి ఆదేశాలను మేరకు జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ముద్దాలి నాగమణి సూచనలు మేరకు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శానం నిర్మల ఆధ్వర్యంలో సోమవారం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ మహిళా గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా మిరియాల శైలజ, ఉపాధ్యక్షురాలుగా పొలసాని సరళరాణి, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ భానులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతా పున్నారావు. జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు బెవర సత్యనారాయణ, సీనియర్ నాయకులు నిమ్మల రాంబాబు, వేమ రవి, కోల శివ గూడూరు రంజిత్, ఈశ్వర్, చింత చంద్రవతి, ఎస్కే పర్వీన్, పాయం ఇకురు భాగ్య తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ ర్యాలీ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8(జనం సాక్షి):** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంను పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమం లో చెన్నారావుపేట హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వేముల కిషోర్ పాల్గొని మాట్లాడారు. అందరూ చదవాలి అందరూ ఎదగాలి ఇంటింటా చదువు ఇంటికి వెలుగు అలాగే ప్రతి ఒక్కరూ అక్షరాస్యత పై దృష్టి పెట్టి నిరక్షరాస్యతను నిర్మూలించి అక్షరాస్యత ను పెంచే విధముగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు పోలెపల్లి రవి, రజినీ, అనుపమ, శ్రీనివాస రెడ్డి, తన్వీర్ కౌసర్, ఇల్ల సూరయ్య, అనిల్, ఆఫీసు సిబ్బంది సునీల్, రాజశేఖర్, సిఅర్పి సంపత్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు



**జైనథ్ జనం సాక్షి సెప్టెంబర్ 8**జైనథ్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న రహీం సార్ కు లక్ష్మీపూర్ గ్రామ పెద్దలు అందరూ కలిసి సన్మానించారు మాజీ ఉపసర్పంచ్ గాజంగుల స్వామి మాట్లాడుతూ లక్ష్మీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోవడం లక్ష్మీపూర్ పాఠశాల పేరును మరియు పిల్లల భవిష్యత్తుకు ఆదర్శప్రాయుడిగా నిలుస్తాడని ఆయన తెలియజేశారు వారి వెంట మాజీ వార్డు సభ్యులు భగత్ భీమ్రావు యోసపు శంకర్ గ్రామ కార్యదర్శి లక్ష్మీపూర్ గ్రామ కరోబార్ మడావి అశోక్ ఉపాధ్యాయులు ప్రధానోపా ధ్యాయులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఆఫీసర్ కు సన్మానం

**సారంగాపూర్,ఆగస్టు8(జనం సాక్షి)** గ్రామీణ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ గా ఆరు సంవత్సరాల నుండి సేవలందించిన విశాల్ కు సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.జామ్ నుండి అదిలాబాద్ గాదిగూడకి ట్రాన్స్ఫర్ అయినట్లు తెలిపారు. ఖాతాదారులతో ఎంతో సన్నిహితంగా పనిచేసే ప్రజల మెప్పును పొందారు ఈ కార్య క్రమంలో బ్రాంచ్ మేనేజర్ రాజేశ్వర్ గౌడ్, క్యాషియర్ మానస్, ఫీల్డ్ ఆఫీసర్ భాను, అటెండర్స్ రాము,రాజ్యలక్ష్మి ఐకెపి సీసీ జమాల్,సునీత మరియు సిబ్బంది పాల్గొన్నారు

# 42వ డివిజన్లో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** సెంట్రల్ 3150 ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన డాక్టర్ కంచ ప్రసాద్ పదవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సికింద్రాబాద్ మరియు డాక్టర్ %ూణ+% శరత్ బాబు. రంగసాయిపేట 42వ డివిజన్లో స్లమ్ ఏరియా అయిన లెనిన్ నగర్ ప్రాంతంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ను రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ వారు ఏర్పాటు చేయడం అభినందనీయమని సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ జడ్జి డాక్టర్ కంచ ప్రసాద్ అన్నారు.ఆదివారం నాడు జరిగిన రోజున 42వ డివిజన్ రంగసాయిపేట లోని లెనిన్ నగర్ ప్రాంతంలో పేదవారు సుమారుగా 600 కుటుంబాలు దాదాపుగా 1500 నుండి 2000 మంది ప్రజలూ నివసిస్తున్నామని వారికి సరిపడా త్రాగునీరు అవసరానికి ఆర్ ఓ ప్లాంట్ కావాలని అడిగిన వెంటనే కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ వారి విజ్ఞప్తి మేరకు రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కంచ ప్రసాద్ మరియు డాక్టర్ పి డి జి శరత్ బాబు కలసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా డాక్టర్ కంచ ప్రసాద్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారు అనేక సామాజిక సేవ కార్యక్రమాలను చేస్తున్నారని అందులో భాగంగానే ఈరోజు ఇక్కడ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. 42 వడివిజన్లో ఎవరైనా మరణిస్తే ఫ్రీజర్ బాక్స్ అందుబాటులో లేదని కార్పొరేటర్ మరియు లెనిన్ నగర్ కమిటీ వారు సూచించినందున ఫ్రీజర్ ను మా స్నేహితులతో కలిసి అందిస్తామని తెలిపారు. అదేవిధంగా మా డివిజన్ స్మశాన వాటికలో ప్రజల సౌకర్యార్థం ఫ్రీజర్ను అందజేస్తామని హామీ ఇచ్చిన స్థానిక ప్రాంత వాస్తవ్యుడు సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ జడ్జి డాక్టర్ కంచ ప్రసాద్ కి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రాజెక్టు చైర్మన్ బేతి అశోక్ బాబు ఆర్.టి.ఎన్. ఎజి నరేష్, టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కేఎంసి ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, సబ్ రిజిస్టార్ శివారపు సురేష్ బాబు,సెక్రటరీఆర్.టి.ఎన్. పోన్న హరినాథ్ కోశాధికారి ఆర్.టి.ఎన్. బండారి కుమారస్వామి, రొటేరియన్స్ కోరే చంద్రమౌళి, పోరండ్ల రత్నాకర్, చిన్నాల సత్యనారాయణ ప్రసాద్ కిరణ్ వేణు అనిల్ గోరంట్ల మనోహర్, చిప్ప వెంకటేశ్వర్లు, బుక్క సతీష్ కుమార్ తో పాటు లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చింతపట్ల కమలాకర్, గుంటి కుమార్, గౌరవ అధ్యక్షులు మాలోతు సాగర్, నాయకులు మోర రాకేష్, పూల రాజేందర్, భీమారం యాదగిరి, ఎండి రఫీక్, పలకపాటి శ్రీనివాస్, మజ్జిగ తిరుమల్, సంజీవ, రాజేష్, రాజయ్య, శ్రీను, రాజు, అశోక్, హైమ, లావణ్య, రేణుక, రాధిక, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల కుమారస్వామి



**బచ్చన్నపేట సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వృద్ధులకు. వితంతువులకు. ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచుతానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు పెంచలేదని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల కుమారస్వామి అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రం నుండి పెన్షన్ పెంచ నందుకు నిరసనగా అధిక సంఖ్యలో కలెక్టర్ కార్యాలన్నీ ముట్టడి చేయడానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కు ముందు ఇచ్చిన మాట ప్రకారం 2000- పింఛన్ 4000. 4000 పింఛన్ 6000 పెన్షన్ పెంచని పక్షంలో ఈ ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా సీనియర్ నాయకులు నల్ల అంజయ్య మాదిగ.చెల్లాపురం శ్రీకాంత్ మాదిగ అధిక సంఖ్యలో పెన్షన్ దారులు ఉన్నారు

# కాళోజి పురస్కారం అందుకున్న నెల్లుట్ల రమాదేవిని సన్మానించిన కొలిపాక సతీష్



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 08 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శివునిపల్లికి చెంది న రచయిత్రి నెల్లుట్ల రమాదేవికి కాళోజి పురస్కారం అవార్డు ప్రకటించిన సందర్భంగా డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీనాయకు లునెల్లుట రమాదేవిని శాలువాతో ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా కొలిపాక సతీష్ మాట్లాడుతూ ముఖ్యంగా నెల్లుట్ల రమాదేవికి కాళోజి పురస్కారం రావడం హర్షించదగ్గ విషయమని,రమాదేవి కార్టూనిస్ట్ తో పాటు అనేక పుస్తకాలు రచించి, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. వారు గతంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం, సినారె సాహిత్యం తో పాటు అనెక అవార్డులు పొందారని,ఈ రోజు కాళోజి పురస్కారం అవార్డు ఘనపూర్ పట్టణ కేంద్రానికి చెందిన రమాదేవి కి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రావడం చాలా ఆనందం గా ఉందని అన్నారు. అవార్డు ప్రకటించిన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల మల్లేష్, మామిడ్ల శ్రీనివాస్, నీల రాములు, షేక్ జానీ,జంపాల శ్రీకాంత్, పొన్న మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందుబాటులో లేని వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి కలెక్టర్ కు పిర్యాదు

## ఎన్టివిఎస్ జిల్లా అధ్యక్షులు డిఎస్ వీరేష్ నాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రలోని పోస్ట్ మాట్రిక్ బాలుర వసతి గృహం వార్డెన్ స్థానికంగా ఉండకుండా ఖమ్మం నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ విద్యార్థులకు అందుబాటులో లేని వార్డెన్ తిరుమలరావు పై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడంజరిగింది ఈ సందర్భంగా ఎన్టివిఎస్ జిల్లా అధ్యక్షులు ధర్మంసోత్ వీరేష్ నాయక్ మాట్లాడుతూగిరిజన విద్యార్థులకు మెనూ ప్రకారం రావాల్సిన పౌష్టిక ఆహారాన్ని పెట్టకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తు స్థానికంగా అందుబాటులో ఉండకుండా ఖమ్మం నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా సమయ పాలన పాటించ కుం డా తను ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థులు లేకున్నా ఉన్నట్లు తప్పుడు హాజరు వేసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న పోస్ట్ మ్యాట్రిక్ బాలుర వసతి గృహం వార్డెన్ తిరుమల రావు పై విచారణ జరిపి



తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తారు. లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ఐక్య సంఘాలు ఎన్టివిఎస్ టిబిఎస్ఎఫ్ టిఎన్ఎస్ఎఫ్ టిఎస్ఎఫ్ నాయకులు జి రాజు నాయక్ భూక్యా కళ్యాణ్ సురేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ను పరామర్శించిన బాల్నె



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8(జనం సాక్షి):** తోపనగడ్డ తండ మాజీ సర్పంచ్ బానోతు శ్రీనివాస్ ను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి బానోతు లాలి అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన వెంట మాజీ ఎంపీపీ జక్క అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, గుగులోత్ కృష్ణ, పరకాల రాజన్న, బాదావత్ ఈర్య, గుగులోతు స్వామి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ ఈర్య, ప్రభాకర్, ప్రసాద్, శ్రీను, మాలోతు బాలు, రాజు, నునావత్ బిచ్చు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముద్దసాని సహోదర్ రెడ్డి

**ఆత్మకూరు, సెప్టెంబర్ 8 (జనం సాక్షి)** కేసీఆర్ ప్రభుత్వం లోనే తెలంగాణ పరకాల అభివృద్ధి చెందాయి చల్లా ధర్మారెడ్డి పుట్టినరోజు ను స్ఫూర్తిగా తీసుకుని అందరూ సమన్వయంగా పని చేయాలి.స్థానిక సంస్థల ఎన్నికలలో మనమే గెలవాలి బర్త్ డే కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేసిన సహోదర్ రెడ్డి అందరం కలిసి పనిచేద్దాం కేసీఆర్ ప్రభుత్వాన్ని తీసుకొద్దాం అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జాకిర్ అలీ, గండు రాము, కృపాకర్ రెడ్డి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి ఉత్పాదకతపై సమీక్ష సమావేశం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సోమవారం ఎస్ఆర్పి 3%డౌెూ% భూగర్భ గని అధికారులు,సూపర్వైజర్లతో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ భూగర్భ గనులను కాపాడుకోవడానికి,భూగర్భ గనుల జీవితకాలం పెంచడానికి ప్రతి ఒక్క ఉద్యోగి,అధికారి కృషి చేయాలని, ఎస్ఆర్పి3%డౌెూ% భూగర్భ గని యొక్క 2025-26 ఆర్థిక సంవత్సర నిర్దేశిత లక్ష్యం 3.4 లక్షల టన్నులను కచ్చితంగా సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి,అధికారి కృషి చేయాలని, గనిలో హాజరు శాతాన్ని పెంచాలని,రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాతకత సాధించడానికి కృషి చేయాలని,ప్రతి ఒక్క సూపర్వైజర్ వారి వద్ద పని చేస్తున్న ఉద్యోగులకు దిశ దిశా నిర్దేశం చేస్తూ,బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పెంపుదలకు కృషి చేయాలని,పని గంటలను సద్వినియోగం చేసుకోవాలని,భూగర్భ గనిలో యంత్రాలను సరైన విధంగా ఉపయోగించుకోవాలని సూచించారు.కొత్తగా ఉద్యోగంలో చేరిన ఉద్యోగుల హాజరు శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంస్థ ప్రగతిలో భాగస్వాములు కావడానికి వారికి తగిన సూచనలు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏజెంట్ జి రవికుమార్,గని మేనేజర్ వెంకట్రావు,గని రక్షణాధికారి మహేందర్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశమునకు హాజరు కాగలరు



**పర్వతగిరి సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు పత్రిక ప్రకట నలో నేడు సోమవారం ఉదయం 11 గంటలకు పర్వతగిరి మండల బిఆర్ ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశము కలదు సమావేశ స్థలం: కల్లెడ సొసైటీలో గల ఫంక్షన్ హాల్‌లో జరుగును ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా మాజీ మంత్రివర్యు లు, వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు హాజ రవుతారని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు కావున మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల నాయకులు మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ ఇంచార్జి లు, సొసైటీ చైర్మన్, మాజీ ఏఎంసి డైరెక్టర్లు, మాజీ మండల రైతు బంధు కన్వీనర్ మాజీఎంపీటీసీలు మాజీ సర్పం చులు, మాజీ ఉప సర్పంచ్ లు మాజీ రైతుబంధు సభ్యులు, మాజీ వార్డ్ మెంబర్లు, సొసైటీ డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు మండల అనుబంధ సంఘాల అధ్యక్షకా ర్యద ర్శులు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు , ప్రింట్ అండ్ ఎలక్ట్రా నిక్ మీడి యా మిత్రులు హాజరు కాగలరని బిఆర్ఎస్ పార్టీ మండల తెలిపారు.

## విశ్రాంత ఉద్యోగుల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**లకెట్టిపేట, సెప్టెంబరు 08 (జనంసాక్షి):** మండల విశ్రాంత ఉద్యోగులు కార్యవర్గ ఎన్నికలను సోమవారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించారు. ఈ సారి కూడా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు.విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా నేరెళ్ల రాజమ ల్లయ్య,ప్రధాన కార్యదర్శిగా తిప్పని మధుసూదన్, కోశాధికారిగా రాచర్ల సత్యనారాయణ,అసోసియేట్ అధ్యక్షులుగా జంగం ఆశయ్య, ఉపాధ్యక్షులు గా దేవేంద్ర విజేయుడు, అమీర్ సుల్తానా,జాయింట్ సెక్రటరీగా కొట్టె రాజేశ్వర్, ఆర్గనైజింగ్ గా అన్నం సత్యనారాయణ,ప్రచార కార్యదర్శిగా కొండపర్తి సత్యనారాయణ,జిల్లా కౌన్సిలర్లుగా రాపల్లి భగవాన్ దాస్,రేణిగుంట ప్రసాద్,ఈ సీ మెంబెర్స్ గా రాజా మహేంద్రం, లింగ య్య,సంపూర్ణ, రజాక్,మనోహర్, శంకరయ్య, బాల్ రాజ్, మల్లయ్య, న్యాయ సలహాదారుగా రెడ్డిమల్ల ప్రకాశంలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధి కారులుగా పాపారావు,పరిశీలకులుగా సత్యనారాయణ,తిరుపతి వ్యవహరి ంచారు. ఈ ఎన్నికలకు జిల్లా అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి జగన్ ల సమక్షంలో నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కార్యావర్గాన్ని సభ్యు లు అభినందించింది, శుభాకాంక్షలు తెలిపారు.

## మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.9 వేల ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని జల్లి గ్రామ ంలో నాంపల్లి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. తన చిన్న నాటి తోటి మిత్రులు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 9వేలను ఆర్థిక సహాయంగా సోమవారం అందించారు.ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు తొగరు బుచ్చిరెడ్డి, చిలుపూరి వీరస్వామి, వల్లాజి శ్రీనివాస్, కుర్ర ప్రభాకర్, మహమ్మద్ పాష, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ షర్ఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ వర్గీకరణ జరగాలి

- మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎడ్ల భాస్కర్
- మాల మహానాడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి




**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని, ఏకపక్షంగా వర్గీకరణ చేయడం జరిగిందని తెలంగాణ మాలమహానాడు, జిల్లాప్రధాన కార్యదర్శి, నియోజకవ ర్గ ఇన్చార్జ్ ఎడ్ల భాస్కర్ అన్నారు. రోస్టర్ విధానంతో పాటు జీవో నెంబర్ 99 వల్ల మాల, దాని అనుబం ధం కులాల విద్యార్థులకు,విద్య,ఉద్యోగ సీట్లలో జరుగుతు న్న అన్యాయాన్ని నిరసిస్తూ తెలంగాణ మాల మహానా డు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గఇన్చార్జ్ ఎడ్ల భాస్కర్ ఆధ్వర్యంలో సోమ వారం స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా ఎడ్ల భాస్కర్ మాట్లాడుతూ మాల, దాని అనుబంధ కులా లైన మేము ఎస్సీలలో మెరుగైన ప్రయోజనం పొందిన కులం అంటూ జస్టిస్ సామీమ్ అక్తర్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాలలను ఎస్సీ కేటగిరి 3లో 26 కులాలుగా పొందుప రిచారని, కానీ సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం, జనాభా లెక్కల ప్రకారం శాస్త్రీయంగా, ఆధారాలతో వర్గీకరణ జరగాలని, ఇవేమీ లేకుండా ఏకపక్షంగా వర్గీకరణ చేయడం జరిగిందని అన్నారు. ఈ వర్గీకరణ ద్వారా మాలలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఇప్పటికైనా శాస్త్రీయంగా వర్గీకరణ చేసి మాలలకు, అనుబంద కులా లకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి గునిగంటి చంద్ర శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి చెవుల రాజేష్, నాయకు లు చింతపండు చంద్ర మౌళి,బలిజ రాజు,చింతపండు హరీష్, శ్రీకాంత్, క్రాంతి రణదేవ్, శ్రీనివాస్,చంద్రయ్య,బిక్షపతి పాల్గొన్నారు.

# ప్రతి బూత్ కి బిజెపి పార్టీ ని విస్తరించాలి

**– బిజెపి జిల్లా నాయకుడు గాజుల సంపత్**



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రతి బూత్ కి బిజెపి పార్టీని విస్తరించాలని బిజెపి జిల్లా నాయకుడు గాజుల సం పత్ అన్నారు. పల్లె పల్లెకి బిజెపి కార్యక్రమంలో బిజెపి జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆదేశా నుసారం జిల్లాలో ఉన్న ప్రతి బూత్ కి బిజెపి ని విస్తరిం చాలి అనే ఉద్దేశ్యంతో ఏర్పాటుచేసిన ప్రవాసి యోజన కార్యక్రమం లో భాగంగా మండలానికి ఒక ముఖ్య అతిథిని పంపించడం జరిగింది. అందులో భాగంగా బిజెపి మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ అధ్యక్షతన చిల్పూర్ మండ లంలోని చిల్పూర్ గుట్ట, పల్లగుట్ట గ్రామం లో శక్తి కేంద్ర ఇంచార్జి బాల్నే శ్రీని వాస్ గౌడ్ ఆధ్వర్యంలో 70,71,72,73 బూత్ లలో పర్యటిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జనగాం జిల్లా బిజెపి నాయకుడు గాజుల సంపత్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంద జేస్తున్న పథకా లను ప్రజలకు వివరిస్తూ గ్రామ గ్రామాన బిజెపి పార్టీని బలోపేతంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, బిజెపి చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి తోకల సంపత్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ కాదుగాయ రమేష్, మండల ప్రధా నకార్యదర్శి వెలిశాల శ్రీనివాస్,మండల ఓబీసీ అధ్యక్షు డు ఊరటి రాజు ముదిరాజ్,మండల దళిత మోర్చా అధ్యక్షుడు కందుకూరి రజినీకార్, బూత్ అధ్యక్షులు సాదం వేణు యాదవ్, అనగోని సంతోష్ గౌడ్, కన్నెబో యిన రవి యాదవ్,వేల్పుల సంపత్ యాదవ్,ముక్కెర గోపాల్ యాదవ్, బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి



**భూపాలపల్లి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, వికలాంగులహక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగులకు ,వితం తువులకు, వృద్ధులకు పెన్షన్ పెంచాలని కలెక్టరేట్ ముట్టడి. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చంద్రమౌళి మాదిగ నేతృత్వంలో కలెక్టరేట్ ముట్టడి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాక ముందు వికలాంగులకు 6000 వృద్ధులకు 4000 వితంతువులకు 4000 చేనేత కార్మికులకు 4000 కల్లుగీత కార్మికులకు 4000 రూపాయలు ఒంటరి మహిళలకు 4000 రూపాయలు కండరాల క్షీణత రక్తహీనత వ్యాధిగ్రస్తులకు 15000 రూపాయలు ఇస్తామని ప్రతి నెల చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి బహిరంగ సభలో వాగ్దానం చేసి గద్దెనెక్కి 21 నెలలు గడుస్తు న్నా ఆ దిశగా ఆలోచన చేయని పక్షంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లను ముట్టడిం చారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్దారులకు అందరికీ ఏ వాగ్దానం చేసిందో ఆ వాగ్దానం నిలబెట్టకపోతే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని హెచ్చరించారు అదే క్రమంలో ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకుంటున్నటువంటి ప్రభుత్వం వికలాం గులకు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు 21 నెలలుగా మోసం చేయడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు జరుగుతు న్నటువంటి మానవీయ ఉద్యమంలో మందకృష్ణ మాదిగ పోరాటాలకు మద్దతుగా సమాజం అండగా ఉండాలని ప్రజలకు ప్రజాస్వామ్యవాదులకు మేధా వులకు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చలో కలెక్టరేట్ కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద శాంతియుతంగా కార్యక్రమం నిర్వహిస్తుండగా పోలీసులు కావాలని ఎమ్మార్పీఎస్ నాయకుల మీద వికలాంగుల, వృద్ధుల , మితంతులపై లాఠీ చార్జ్ చేయడం సరైనది కాదని లాటి చార్జ్ చేసినటువంటి సీఐ పై తక్షణమే చట్టమైన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని సిఐ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వికలాంగుల హ క్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాచర్ల వం శీకృష్ణ గౌడ్, నోముల శ్రీనివాస్ మాది గ వికలాం గులు వితంతువులు వృద్ధులు ఎమ్మార్పీ ఎస్ నాయకుల అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపన్యాస పోటీల్లో జిల్లా ప్రధమ, ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థులు..

- **డిజిటల్ ప్రపంచాన్ని ఉపయోగించుకోలేని వాడే నిజమైన నిరక్షరాస్యుడు..**
- **జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు...**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలను శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపన్యాస పోటీలో చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఆకుల సాత్విక ప్రథమ స్థానాన్ని, 10వ తరగతి విద్యార్థి కల్లెపు హరిప్రియ ద్వితీయ స్థానాన్ని సాధించారు. వీరికి గైడ్ టీచర్లుగా పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్‌లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్షరాస్యత సమాజ అభివృద్ధికి వ్యక్తి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలో అక్షరాస్యుడు అంటే చదవలేని వాడు కాదని డిజిటల్ ప్రపంచాన్ని ఉపయోగించుకోలేని వాడే నిజమైన నిరక్షరాస్యుడు అని పేర్కొన్నారు. అడల్ట్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పెద్దలకు విద్య అందించడం ద్వారా సమాజంలో అవగాహన చైతన్యం పెరుగుతుందని, ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా మారితేనే దేశ అభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామీణ ప్రజలైన పేదరికంలో ఉన్నవారైనా, పట్టణ ప్రాంత ప్రజలైన డిజిటల్ ప్రపంచంలో వెనుక పడకుండా ఉండాలంటే ఆధునిక పరికరాల పైన జ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ అక్షరాస్యత థీమ్ గా డిజిటల్ యుగంలో అక్షరాస్యతను ప్రోత్సహించడంగా యునెస్కో పేర్కొందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు అక్షరాస్యుడు అవడంతో పాటు డిజిటల్ పరికరాల పైన జ్ఞానం కలిగి ఉండాలని సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలని, ఆధునిక భారతదేశ నిర్మాణానికి డిజిటల్ అక్షరాస్యత ఆయుధంగా మారనుంది అన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా టాస్ ఉల్లాస్ కార్యక్రమాల ఇన్చార్జ్ సిహెచ్ నాగేశ్వరరావు వ్యవహరించారు. ఖిలా వరంగల్ ఎంఈఓ ప్రసాద్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.

# యూరియా కొరతను వెంటనే తీర్చాలి

- **సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** యూరియా కొరతను వెంటనే తీర్చాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. సోమవారం చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీకి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు యూరియా కోసం చేస్తున్న పోరాటాలకు మద్దతుగా సెప్టెంబర్ 2 నుండి 10 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31 వరకు 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాల్సి ఉండగా నేటికి 5.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసిందని ఆరోపించారు. చైనా నుండి దిగుమతి కాలేదని ఆపరేషన్ సింధూర్ వల్ల దృష్టి పెట్టలేదని చిలక పలుకులు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా రైతాంగానికి ముఖ్యమైన యూరియా కొరత సమస్య ఎందుకు తెలియదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళికల ప్రకారం అవసరం మేరకు యూరియాను తెప్పించుకోవటంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. తమ లోపాన్ని కప్పిపుచ్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. పంట పొలాలలో పనులు చేయాల్సిన రైతులు రాత్రి పగలు మరచి భారీ వర్షాలలో సైతం నిత్యం రోడ్లమీద నిరసన తెలియజేయాల్సిన దుస్థితికి కారకులు ఎవరని ఆయన ప్రశ్నించారు. యుద్ధ ప్రాతిపదికన యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది డీలర్స్ యూరియాలో బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముకోవడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు కత్తుల కొమురయ్య, సింగన బోయిన కట్టయ్య, జవహర్లాల్, రంజిత్, వెంకటయ్య, రవి, పాల్గొన్నారు.

# నాయకపోడు ఉద్యోగస్తుల సంఘం ఎన్నిక

**- జిల్లా అధ్యక్షులుగా ఒల్లాల మల్లేష్**



**కాటారం, సెప్టెంబర్ 08 ,(జనంసాక్షి):** నాయకపోడు ఉద్యోగస్తుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కూన దయానంద స్వామి పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మల్హర్ రావు మండలం రుద్రారం లక్ష్మీదేవి గుడి ఆవరణలో సోమవారం జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా ఒల్లాల మల్లేష్ ,ఉపాధ్యక్షులుగా తీరి జేసి సత్యం, తాయినేని అంజయ్య, కుర్రీ శ్రీనివాస్, బెల్లంకొండ భీమక్క ,డిప్యూటీ జనరల్ సెక్రటరీగా లక్కీ తిరుపతి ,కోశాధికారిగా గుంటి శ్రీశైలం, జాయింట్ సెక్రటరీగా మానేటి లక్ష్మీరాజు, పోలం శ్రీశైలం, కోట సులోచన, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుంటి శంకర్ ,బీసుల శ్రీనివాస్, భీముని రమేష్, పల్లవి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గుంటి రాములు, పోలం రవీందర్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సారంగపాణి గుంటి మదనయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించాలి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**పాలకుర్తి, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** పాలకుర్తి నియోజకవర్గం లోని గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి బాలవికాస ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ లో గల ఫాతిమా నగర్ బాలవికాస కార్యాలయంలో బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌ రెడ్డిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కలిసి త్రాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు. శుద్ధి త్రాగునీరును అందించి ప్రజల ఆరోగ్య రక్షణకు బాసటగా నిలవాలని తెలిపారు. స్పందించిన శౌ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం బాలవికాస ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

**ఎంపీడీవో నల్ల శ్రీవాణి**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి అలాగే ఓటర్ లిస్టులు, పోలింగ్ కేంద్రాల పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశంను నిర్వహించినట్లు తెలిపారు. వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆమె కోరారు. అలాగే వారి సలహాలు, సూచనలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి సరిపడా యూరియాను సరఫరా చేయాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** మండలానికి సరిపడా యూరియాను సరఫరా చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు కడియాల వీరాచారి అన్నారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి వారికి సరిపడ యూరియాను అందించాలని తహసిల్దార్ ముప్పు కృష్ణ కు మండల రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ పంటలకు ప్రధానంగా అవసరమయ్యే యూరియాను ప్రభుత్వాలు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలకు యూరియా వేయకుంటే దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి రైతులకు అవసరమైన యూరియాను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఇకపై ఎరువుల కొరత రాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళిక తో ఎరువులను దిగుమతి చేసి రైతంగాన్ని, పంటలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు గంగారపు లింగయ్య, సంపత్ రావు, వెంకటయ్య పాల్గొన్నారు.

# బావిలో దూకి యువకుని మృతి

**లకెట్టిపేట, సెప్టెంబరు 08 (జనంసాక్షి):** లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామ శివారులో వ్యవసాయ బావిలో దూకి దండేపల్లి మండలం కొర్విచెల్మ గ్రామానికి చెందిన వేనంక వినాయబాబు(26) అనే యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. మృతుడు తన స్వగ్రామం కొర్విచెల్మ లో ఒక అమ్మాయిని ప్రేమించాడు. తను ప్రేమించిన అమ్మాయి నిన్న చనిపోయింది. తను ప్రేమించిన అమ్మాయి చనిపోవడం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. మృతుని తల్లి వేనంక రాజవ్వ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ తేలిపారు.



# విద్యుత్ వినియోగదారులు వాట్సాప్ చాట్ బాట్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చు

## డివిజనల్ ఇంజనీర్ పి. నాగేశ్వరరావు

**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 08(జనంసాక్షి).** వినియోగదారుల సౌకర్యార్థం తెలంగాణ నార్తర్న్ పవర? డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టీజీఎన్ పీడీసీఎల్) ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతను వినియోగంలోకి తెచ్చి "వాట్సాప్ చాట్ బాట్ " ద్వారా కూడా వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, సేవలు పొందే సదుపాయాన్ని కల్పించినట్లు డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు తెలిపారు. వినియోగదారు తమ మొబైల్ వాట్సాప్‌లో 7901628348 నంబర్‌కు "హాయ్" అని పంపగానే, "వెల్కమ్ టూ టీజీఎన్ పీడీసీఎల్ కాల్ సెంటర్" అని సందేశం అందుతుంది. వెంటనే రిజిస్టర్ కంప్లైంట్, ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ వంటి ఆప్షన్లు వస్తాయి.

కంప్లైంట్ నమోదు చేసే విధానం:వినియోగదారు యూనిక్యూ సర్వీస్ నెంబర్ ఎంటర్ చేస్తే, వెంటనే ఆవిద్యుత్ సర్వీస్ వివరాలు ప్రదర్శించబడతాయి.వివరాలను ఓకే చేసిన తరువాత, కంప్లైంట్‌కు సంబంధించిన విభాగాల మెనూ కనిపిస్తుంది.వినియోగదారు తాను ఎదుర్కొంటున్న సమస్యను ఎంచుకుని ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు లేదా నేరుగా ఏజెంట్‌తో చాట్ చేయవచ్చు. కంప్లైంట్ నమోదు అయిన వెంటనే ప్రత్యేక కంప్లైంట్ ఐడి సృష్టించబడుతుంది. ఆ వివరాలు వినియోగదారునికి ఎస్ఎంఎస్ రూపంలో అందుతాయి.

ఫాలో అప్ సదుపాయం:ఫిర్యాదు సంబంధిత అధికారికి పంపబడుతుంది. వినియోగదారు ఎప్పుడైనా కంప్లైంట్ ఐడి ద్వారా తన సమస్య పురోగతిని ట్రాక్ చేసుకోవచ్చు. సమస్య పరిష్కారం అయిన తరువాత వినియోగదారునికి ఐవిఆర్ఎస్ కాల్ వస్తుంది.సమస్యపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వమని అడుగుతారు. వినియోగదారు సంతృప్తి చెందనట్లయితే, అదే కంప్లైంట్‌ను మళ్లీ రీఓపెన్ చేసుకునే అవకాశం ఉంది.అదనపు సదుపాయాలు: టిజిఎన్పిడిఎల్ అధికారిక వెబ్‌సైట్ %www.tgnpdcl.com% లో కూడా "వాట్సాప్ ఐకాన్ " అందుబాటులో ఉంది. వినియోగదారులు ఆ ఐకాన్‌పై క్లిక్ చేసి నేరుగా చాట్ చేయవచ్చు. అదనంగా, టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా కూడా ఫిర్యాదులు నమో దు చేయవచ్చని ఆయన తెలిపారు.ప్రయోజనాలు:సాంకేతికతను సద్విని యోగం చేసుకుని విని యోగదారుల సమస్య లను త్వరితగతిన పరిష్క రిం చడం, సమయాన్ని ఆదా చేయడం, పారదర్శ కతను కాపాడటం ఈ చాట్ బాట్ ప్రత్యేకత అని ఆయన ఎస్ఈ అన్నారు. ఈ కొత్త సదుపాయం ద్వారా వినియోగ దారు లకు మరింత వేగవం తమైన, నాణ్యమైన సేవ లు అందే అవకాశం ఉందని డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు.



# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపు

**పరకాల, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, వేగంగా బిల్లులు చెల్లింపునకై లబ్ధిదారులే స్వయంగా ఫోటోలను అప్లోడ్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించినట్లు పరకాల మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల యాప్ లబ్ధిదారులు డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా తమ యొక్క సమగ్ర వివరాలు, ఇంతవరకు చేసిన చెల్లింపులు ఎక్కడి నుంచి అయినా చూసుకోవచ్చు అని తెలిపారు. అలాగే తమ బిల్లు ఎక్కడ ఉంది, ఎంత మొత్తం, ఏ బ్యాంకు అకౌంట్ లో జమ అవుతుంది అనే వివరాలు సమగ్రంగా తెలుస్తాయన్నారు. లబ్ధిదారుల స్వయంగా ఇంటి నిర్మాణ ఫోటోలు అప్లోడ్ చేసుకోవచ్చని, ఆ ఫోటోలు పై అధికారులకు లాగిన్ అవుతాయని దీంతో వారు క్షేత్రస్థాయిలో సరి చూసుకొని లబ్ధిదారులకు బిల్లులు విడుదల చేస్తారని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు.




# మృతుల పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 08 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు తల్లి గన్ను జయమ్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మండలంలోని మీదికొండ గ్రామంలో మాజీ రైతు కో ఆర్డినేటర్ రంగరెడ్డి మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం మృతుడి స్వగృహానికివెళ్లి వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులుఅర్పించి,కుటుం బ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్య క్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధు లు, పార్టీ ప్రతినిధులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొ న్నారు.

# మహదేవపూర్ బాలికల పాఠశాల పిడి గురుసింగ పూర్ణిమకు అవార్డు ప్రధానం



**మహదేవపూర్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గురిసింగపూర్ణిమకు మండల అధికారి ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు. సింగిల్ విండో చైర్మన్ చర్ల తిరుపతిరెడ్డి. చేతుల మీదుగా అవార్డు అందజేసి శాలు వాతో సన్మానించారు. ఈ సందర్భంగా గా వారు మాట్లాడుతూ. విద్యార్థుల కు క్రమశిక్షణ నేర్పుతూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ ఆ పాఠశాలలో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రతి సంవత్సరం ఆటలలో కబడ్డీ, కోకో, అద్లేంటిక్, సాఫ్ట్బాల్. ఆటలలో మండల స్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు పాడించు ఎంతో మంది ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. మారుమూల ప్రాంతంలో తిరిగి ఆ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచారు. క్రీడాకారులకు పాఠశాల సమయం అనంతరం కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తూ వందల మంది క్రీడాకారులను తయారు చేస్తూ మండల స్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు పేరు ప్రఖ్యాతలు ఇసుక వచ్చి వారి సేవలను గుర్తించి మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పిడి గురుసింగపూర్ణిమ అవార్డు కు ఎంపికైనందుకు వారిని అభినందిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలిమెల మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు కాంప్లెక్స్ హెచ్ఎం అనిల్ గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎంశ్రీనివాస్ రెడ్డి. కాలేశ్వరం ఇన్చార్జిహెచ్ఎం రాజేందర్ సూరారం హెచ్ఎం పురుషోత్తం. ఉపాధ్యా యులు మడక మధు ఉపాధ్యాయ సంఘం నాయకులు శంకర్ నేత. పిడి రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించినా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు




**మహదేవపూర్: సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** పలిమెల మండలం బురుగూడెం గ్రామానికి చెందిన మట్టి శ్రావణ్ మహదేవపూర్ ప్రభుత్వ వైద్యశాలలో మరణించగ మృతదేహాన్ని అంబులెన్సులో స్వగ్రామానికి తీసుకు వెళ్తుండగా మాజీ ఎమ్మెల్యే పుట్టమధు పలిమెల వద్ద ప్రార్థివ దేహాన్ని సందర్శించి మృతుడికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పలిమెల మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవాజి తిరుపతి. మహదేవపూర్ మండలపార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు ఉన్నారు.

# జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్యయత్నం

**నల్లబెల్లి, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కల్పన సోమవారం సాయంత్రం కార్యాలయ ంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన తోటి సిబ్బంది చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబం ధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సహస్ర ఫౌండేషన్



**కొత్తగూడ సెప్టెంబర్ 8 జనంసాక్షి:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లో ఇటీవలే అనారోగ్యం తో వెంపెల్లి సందీప్ మృతి చెందడం జరిగింది.ఆ కుటుంబానికి అండగా సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెయింటర్ దాసరి శ్రీనివాసులు ఐదవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు హరిబాబు పక్షాన నిత్యావసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి సహస్ర ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) మండల అధ్యక్షులు ఎస్ కె. సల్మాన్ పాషా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవత్వమని తోటి వారికి సహాయం చేయడంలోనే తృప్తి ఉంటుందని ఎన్నో ఏళ్లుగా సహస్ర ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్వితీయమని గ్రామీణ ప్రాంతంలోనే కాకుండా పట్టణాలలో సైతం అనాథ పిల్లలను, పేద విద్యార్థులకు వృద్ధులకు అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు సమాజ సేవలో కూడా పాలుపంచ ుకోవడం గొప్ప విశేషమని అన్నారు.ఈ కార్యక్రమంలో సహ స్ర ఫౌండేషన్ ఫౌండర్ పాత్తేపు ప్రవీణ్, సాయి, చింటూ, శివరాజ్,ఐజేయూ జిల్లా నాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, ప్రచార కార్యదర్శి , గంగిశెట్టి.రాకేష్ వర్మ,తీగల ప్రేమ్ సాగర్,నరేష్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, ఉబ్బని శ్రీహరి, శ్రీనివాస్, దేవేందర్, వెంకటేశ్వర్లు, ఏజాజ్ అలీ,అశోక్, గ్రామ పెద్దలు కంగాల నాగేశ్వరావు, ఏంపల్లి నాగేశ్వరావు,ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ నాయకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూక్య జంపన్న ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 08(జనంసాక్షి).** బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అధ్యర్యంలో మెగా జాబ్ మేళా సోమవారం మండల కేంద్రం లోని బిఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు విచ్చేసి కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం భూక్య జంపన్న ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యువకులుసుమారు 200 మ మంది పాల్గొన్నారు. అందులో 80 మంది వివిధ వివిధ కంపెనీలలో ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేయడం జరిగిందనన్నారు ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, ఎస్కె కుర్బాన్ అలీ, కన్నాయి గూడెం మండలం అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణయ్య, తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజరావు, గండేపల్లి నరసయ్య, దిడ్డి మోహన్ రావు, మెరుగు వెంకటేష్, కావిరి చిన్ని కృష్ణ, పలు కంపెనీల హెచ్ఆర్వోలు, నిరుద్యోగ యువతి యువకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా కాళేశ్వరం ఉపాధ్యాయులు.

**కాళేశ్వరం , సెప్టెంబర్ 09,( జనం సాక్షి )** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మహాదేవపూర్ మండల కేంద్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో కాళేశ్వరం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు దక్కింది. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ మండల ఎంఈఓ, స్థానిక సింగిల్ విండో చైర్మన్ ల చేతులమీదుగా కాళేశ్వరం ప్రాథమిక పాఠశాలకు చెందిన పెంటి శ్యాం, మండల ఉత్తమ సిఆర్పి గా పెంటి సతీష్ లు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.

## రాజీమార్గమే రాజమార్గం

భూపాలపల్లి, సెప్టెంబర్ 8 (జనం సాక్షి): ఈనెల 13వ తారీఖున జాతీయ లోక్ అదాలత్ ఉంటుంది అవకాశాన్ని భూపాల్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరి మీద అయితే కేసులు ఉన్నాయో ఆ వ్యక్తులు ఇట్టి అవకాశాన్ని విని యోగం చేసుకోగలరు ఈ కింద తెలిపినటువంటి కేసులు పరిష్కరించ బడతాయి. చిన్న చిన్న కేసులు భార్యా భర్తల కేసులు ఆస్తి తగాద కేసులు, భూ సంబంధిత కేసులు ఏవైనా ఉంటే ఇరువర్గాలు కూర్చొని పరిష్కారం చేసుకొని కోర్టులో వచ్చినట్లు యితే వాళ్లపై ఉన్నటువంటి కేసులు కొట్టివేయబడతాయి. 9 వ తారీకు నుండి 13 తారీకు వరకు ఈ అవకాశం ఉంటుంది . భూపాల్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ , భూపాల్ పల్లి అడ్మిన్ ఎస్సై సాంబమూర్తి , ఎస్సై రమేష్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించగలరు.

## బీసీ రిజర్వేషన్లకు బిజెపినే ప్రధాన అడ్డంకి!

● ఆత్మ కమిటీ చైర్మన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



మరిపెడ సెప్టెంబర్ 8 (జనంసాక్షి) : బీ సి రిజర్వేషన్లు రాకుండా, తమ రాజకీయ అవకాశవాదం తో కేంద్ర బిజెపి ప్రభుత్వం మోకలడ్డుతుందని ఆత్మ కమిటీ చైర్మన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. సిపిఐ మరిపెడ మండలం కార్యవర్గ సమావేశం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో సోమవారం జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు శాసనసభలో బిల్లు ఆమోదించినా రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థలుగా వాడుకుంటూ బిల్లు ఆమోదం కాకుండా అడ్డుకుంటున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పార్టీ శ్రేణులు తగురీతిలో సమాయత్తం కావలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై విచారణ జరిపిన పిసి ఘోష్ నివేదిక బి ఆర్ ఎస్ అవినీతిని తేటతెల్లంతో చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా మరింత పారదర్శకత కోసం సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కోరడం స్వాగతించవలసిన విషయమని అన్నారు. రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో కేంద్రం ప్రభుత్వం రాష్ట్రాన్ని అభాసపాలు చేయాలని కుయుక్తుల్ని, లాలూచీ రాజకీయాలను మానుకొని ,రాష్ట్రానికి న్యాయంగా కేటాయించాల్సిన యూరియా వెంటనే విడుదల చేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, మల్లెపాక యాకన్న, రాసాల యుగేందర్, జి ఎల్లయ్యా తదితరులు పాల్గొన్నారు.

## 6 విద్యుత్ మోటర్లు, నగదు రూ 20,000 స్వాధీనం

● ఇద్దరిపై కేసు : సిఐ మల్లేష్



చిట్యాల సెప్టెంబర్ 8 (జనంసాక్షి) 6విద్యుత్ మోటర్లు, నగదు రూ 20,000 స్వాధీనం చేసుకొని, ఇద్దరు పై కేసు నమోదు చేసినట్లు సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రేగొండ మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన దబ్బెట రమేష్ ,తిరుమలగిరి గ్రామానికి చెందిన సరిగోమ్ముల వెంకట స్వామి జల్సాలకు అలవాటు పడి బావుల దగ్గర అమర్చిన విద్యుత్ మోటార్లను దొంగిలించారు. ఈ క్రమంలో సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ దగ్గర వాహన తనిఖీ చేస్తుండగా చల్లగరిగ వైపు నుండి ఒక ఆటో వస్తుండగా పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నిస్తుండగా వారిని పట్టుకుని ఆటోను తనిఖీ చేశారు. వారిని విచారించగా రేగొండ మండలంలో పొలాల వద్ద బావులకు అమర్చిన 9 విద్యుత్ మోటార్లు, అలాగే చల్లగరిగ గ్రామంలో ఒక మోటార్లు దొంగిలించి, 4 మోటర్లను రెండు రోజుల క్రితం అమ్ముకొని, మిగిలిన6 మోటర్లను చిట్యాల , మొగుళ్ళ పల్లి ఏరియాలోని స్క్రాప్ దుకాణాలలో విక్రయించడానికి వస్తున్నామని అంగీకరించారు .4 మోటర్లు అమ్మగా వచ్చిన రూ 24000 నుండి రూ 4000 ఖర్చు చేశామని తెలిపారు . కాగా మిగిలిన రూ 20,000, కరెంటు మోటర్లు స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్, ఎస్ఐ సమ్మిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్స్ సందీప్, అస్లాం, నాగరాజు లను సిఐ మల్లేష్ యాదవ్ అభినందించారు.

## విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు

నస్పూరు (జనంసాక్షి): మంచిర్యాల జిల్లా కలెక్టర్ సీసీ అయినా బొడ్డు రాయలింగు తన విధుల్లో ఉండగా కలెక్టర్ చాంబర్ వద్దకు చెన్నూరి సమ్మయ్య,జికకర శంకర్,జిడి సారంగం,లింగంపెల్లి శ్రీనివాస్,మంతెన మల్లేష్,గడ్డాల బనయ్య మరికొంత మంది నాయకులు కలిసి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడానికి రాగా వారితో కలెక్టర్ లేరు తర్వాత రండి అని చెప్పగా వారందరూ కలిసి వాగ్వాదానికి దిగి దౌర్జన్యంగా తనను చేతులతో నెట్టివేసి తన విధులకు ఆటంకం కలిగించి కలెక్టర్ చాంబర్లోకి ప్రవేశించినారు అని ఫిర్యాదు మేరకు సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యు. ఉపేందర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని మంచిర్యాల రూరల్ సిఐపి అశోకు ఒక ప్రకటనలో తెలిపినారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 08 ( జనం సాక్షి ) : స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు తల్లి గన్ను జయమ్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మండలంలోని మీదికొండ గ్రామంలో మాజీ రైతు కో ఆర్డినేటర్ రంగారెడ్డి మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం మృతుడి స్వగృహానికివెళ్లి వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి, అంగన్వాడీ కేజీబీవీల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రులోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. కేసముద్రం అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి అంగన్ వాడీ కేంద్రంలోని పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని పిల్లల ఆరోగ్యంపై టీచర్లు ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన శ్రద్ధ వహించలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల ప్రత్యేక అధికారులు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

గ్రామ కమిటీ మహిళా ఉపాధ్యక్షురాలు పోలసాని సరళ రాణి



మంగపేట సెప్టెంబర్ 08 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని కమలాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నూతన ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన పోలసాని సరళ రాణి అన్నారు. సరళ రాణి ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంలో తను మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నుకున్న మంత్రి సీతక్కకు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, మండల మహిళా అధ్యక్షురాలు శాంసం నిర్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని సరళ రాణి అన్నారు. జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం



మహా ము త్తారం సెప్టెం బర్ 8 (జనం సాక్షి) : నూతనంగా బ్యాంక్ మే ే నే జ ర్ గా బాధ్యతలు చెప్పట్టిన పి మధును మర్యాదపూర్వక కలిసి శాలువాతో సన్మానం చేసి వారి కి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థాన డైరెక్టర్, ముక్కెర రాజమల్లుగౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రాజు నాయక్,గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, సీనియర్ నాయకులు ఓలపు శంకరయ్య, నూకల రవి, మహా ముత్తారం మాజీ ఉపసర్పంచ్ వేముల మధుకర్, మహ ముత్తారం టౌన్ యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి



నెరడిగొండ సెప్టెంబర్8(జనంసాక్షి) : ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కారంలో భాగంగా సోమవారం రోజున మండల తహసీల్దార్ కార్యాలయం యందు ప్రజావాణి నిర్వహించారు. ఉదయం 10.30 నుండి 1.30 వరకు తహసీల్దార్ కార్యాలయం యందు ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించనైనది.ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించబడునని తహశీల్దార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సయ్యద్ కలీమ్ ఎంపీఓ లక్ష్మన్ ఏఈఓ సౌజన్య మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగోరావు లు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, చట్టాల పై అవగాహన




లింగాలఘణపురం సెప్టెంబర్08( జనం సాక్షి) : మండలంలోని కళ్లెం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ - 1098 జనగామ, మరియు స్నేహ్ ఎన్జీవో వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం బాలల హక్కులు మరియు చట్టాలు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగాచైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ మమత మాట్లాడుతూ అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం, బాలలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కుమరియు అభివృద్ధి చెందే హక్కుల గురించి వివరించారు. అదేవిధంగా బాల్య వివాహాలు , బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలు, బాలల పై లైంగిక వేధింపులు మొదలగు సమస్యలు వాటి పరిణామాల గుర్చి వివరించారు. ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం గ్రామంలో బాల్య వివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేస్ వర్కర్ లావణ్య, స్నేహ్ ఎన్జీవో , కమ్యూనిటీ సోషల్ మొబైజర్ లావణ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ హంసమ్మ గారు ,గ్రామ అంగన్వాడీ టీచర్లు రేణుక , గౌసియా , ఆశా వర్కర్లు తబిత ,సరోజినీ, రామ నర్సమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



చెన్నారావుపేట, సె ప్టెంబర్ 8(జనం సాక్షి): మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ పరామ ర్శించారు. సోమవారం మం డలంలోని తోపన గడ్డ తండా మాజీ సర్పంచ్ బానోతు శ్రీనివాస్ తల్లి బానోతు లాలీ అనారోగ్యంతో మరణించింది. ఆమె మృతదేహంపై పూలమాలవేసి అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ విజయ్ సింగ్, లింగగిరి మాజీ సర్పంచ్ లు బొమ్మనపెల్లి గణేష్, మాదారపు భాస్కర్, మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి, శంకరం తండా మాజీ సర్పంచ్ భూక్యా భద్రు, లింగగిరి గ్రామ అధ్యక్షులు చిందం కుమార్, ఉపాధ్యక్షుడు సురేష్ మాజీ ఎంపిటిసి బూడిద వెంకన్న, మల్లం సాగర్ తదితరులు పాల్గొన్నారు.